ఈనాడు
సంగారెడ్డి
సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు


పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వద్ద నీటిశుద్ధి కేంద్రం పనులు

ప్రజలకు సురక్షిత మంచినీళ్లివ్వడం మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశం. ఈ ఏడాది డిసెంబరు లోపు ఇన్‌టేక్‌వెల్స్, నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు పూర్తి కావాలి. 2018 జనవరి 1వ తేదీన నూతన సంవత్సర కానుకగా గ్రామీణ ప్రజలకు తాగునీటిని అందివ్వాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్క్ ఏజెన్సీలు రేయింబవళ్లు పని చేసి లక్ష్యాన్ని చేరుకోవాలి.’

– ముఖ్యమంత్రి కేసీఆర్

బిరబిరా.. ‘భగీరథ’!

యుద్ధప్రాతిపదికన పనులు ● డిసెంబరు నాటికి నీళ్లు ● అధికారుల కార్యాచరణ

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా శుద్ధి చేసిన స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలన్నది లక్ష్యం. ఇందులో భాగంగానే పనులకు భారీగా నిధులు కేటాయించారు. ఇంటింటికీ నల్లా నీళ్ల సరఫరా చేయకపోతే వచ్చే ఎన్నికల్లో తాము ఓట్లు అడగబోనని ఇప్పటికే పలుమార్లు ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో అధికారులు పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టి ముందుకు సాగుతున్నారు. నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.

రూ. 518 కోట్లతో పనులు..!

మునిపల్లి మండలం బుస్సారెడ్డిపల్లి శివారులోని సింగూరు రిజర్వాయర్ సమీపంలో, పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట శివారులోని సింగూరు రిజర్వాయర్‌వద్ద ....ఇన్‌టేక్‌వెల్ ద్వారా నీటిని జిల్లా ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో 26 మండలాలు, మూడు పురపాలికలకు, ఒక నగర పంచాయతీకి నీటిని సరఫరా చేయనున్నారు. ఇందుకోసం అవసరమయ్యే పనులకు రూ. 518 కోట్లను కేటాయించింది. వాటితో ఇన్‌టేక్ వెల్స్, నీటిశుద్ధి కేంద్రాలు, సంపులు, పైపులైన్లు, ఓహెచ్ బీఆర్, ఇతర పనులకు వెచ్చించనున్నారు. ఇలా ఇప్పటి వరకు పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట, మునిపల్లి మండలం బుస్సారెడ్డిపల్లి వద్ద రెండు ఇన్‌టేక్ వెల్స్ , నీటి శుద్ధి కేంద్రాలను పూర్తి చేశారు. ఎనిమిది సంపులకు ఏడు పూర్తి చేశారు. మిగిలిన సంపు ఒకటి ప్రగతిలో ఉంది. దానిని వచ్చే సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అదే విధంగా ఓహెచ్‌బీఆర్ 11 పెద్ద ఎత్తైన ట్యాంకుల నిర్మాణాలకు మూడింటిని పూర్తి చేశారు. మరో ఎనిమిది ప్రగతిలో ఉన్నాయి. వీటిని సెప్టెంబరు నాటికి పూర్తి చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. మంచినీటి సరఫరాకు 1005 కిలో మీటర్లు పైపులైన్లు వేయాలి. అయితే ఇప్పటి వరకు 842 కిలోమీటర్ల పనులు పూర్తి చేశారు. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.


జహీరాబాద్ సమీపంలోని మంచినీటి పైపులైను

82 శాతం పనులు పూర్తి చేశాం..

– రఘువీర్, పథకం జిల్లా అధికారి

జిల్లాలో మిషన్ భగీరథ పథకం పనులు ఇప్పటికే 82 శాతం పనులు పూర్తి చేశాం. మంచినీటి సంపులు, మంచినీటి పైపులైన్ల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆయా పనులకు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నాం. ఈ ఏడాది డిసెంబరు నాటికి గ్రామం వరకు నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అక్కడి నుంచి ఇంట్రా విలేజ్ ఫేజ్01, ఫేజ్02 ద్వారా ఇంటింటికీ నల్లా నీటిని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం శాఖ అధికారులు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.


మునిపల్లి మండలం బుధేరా వద్ద ఓహెచ్‌బీఆర్ఎస్

పనుల్లో తాత్సారం..!

మిషన్ భగీరథ పథకం అమలులో భాగంగా ఇంటింటా నీళ్ల సరఫరా చేసేందుకు గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం శాఖ ...మిగతా 7లో

నిఘానేత్రాలు..

తగ్గేను నేరాలు

నారాయణఖేడ్, న్యూస్‌టుడే: ఖేడ్ నియోజకవర్గం కర్ణాటక, మహారాష్ట్రాలకు సరిహద్దులో ఉండటంవల్ల ఖేడ్ మీదుగా నిషేధిత గంజాయి, గుట్కాల అక్రమ రవాణా అధికంగా సాగుతోంది. పట్టణంలో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి వెళ్లే అన్నిమార్గాలను పర్యవేక్షించేలా అవసరమైనన్ని కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు అప్పట్లోనే రూపొందించారు. అయితే వివిధ కారణాలతో అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాలు లేక అక్రమ రవాణ, చోరీలు పెరిగిన నేపథ్యాన్ని వివరిస్తూ ‘ఈనాడు’ పలుమార్లు కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఆదివారం ఎట్టకేలకు ప్రధానకూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులతోపాటు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఖేడ్ పట్టణంలోని ప్రధానకూడళ్లయిన రాజీవ్‌కూడలి, బసవేశ్వరకూడలిలో ఒక్కో చోట నాలుగు మార్గాల్లో నాలుగు చొప్పున సీసీ కెమెరాలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఆయా కూడళ్ల వద్ద ఉన్న దుకాణాల్లో దృశ్యాలను వీక్షించేందుకు తెరలను ఏర్పాటు చేశారు. అంతర్జాలం ద్వారా స్థానిక పోలీసు ఠాణాలోని తెరలోనూ వీక్షించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక డీఎస్పీ యాదగిరిరాజు, ఎస్సై నరేందర్ వీటిని పరిశీలించారు. ఈ మధ్యే సంగారెడ్డి-నాందేడ్-అకోలా 161వ నంబరు జాతీయ రహదారిపై ఉన్న ఖేడ్ మండలంలోని నిజాంపేటలోని కూడలిలో నాలుగు సీసీ కెమెరాలను ...మిగతా 7లో


రాజీవ్‌కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

ఈనాడు కథనానికి స్పందన


తెరపై కనిపిస్తున్న పట్టణ పరిస్థితి

ఎగువన వర్షం.. దిగువన హర్షం

కల్హేర్, న్యూస్‌టుడే: ఎగువ భాగంలో కురిసిన వర్షాలకు వరదనీరు చేరడంతో నల్లవాగు ప్రాజెక్టు ఆదివారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1,493 అడుగులు (746.13 మిలియన్ క్యూబిక్ అడుగులు) కాగా ప్రాజెక్టులో ఆదివారం ఉదయం 1,493.3 అడుగులు నీరు చేరడంతో, ప్రాజెక్టు అలుగుపైనుంచి పారుతోంది. ప్రాజెక్టు ఎగువ భాగంలో కురిసిన వర్షానికి ప్రాజెక్టులోకి 520 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా దిగువ భాగానికి ప్రాజెక్టు కుడి, ఎడమ తూము కాలువల ద్వారా 120 క్యూసెక్కుల నీరు ఆయకట్టుకు విడుదల చేస్తున్నామని, 220 క్యూసెక్కుల నీరు అలుగుపైనుంచి నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువ భాగానికి పారనున్నాయని ప్రాజెక్టు ఏఈ సూర్యకాంత్ తెలిపారు. నల్లవాగు ప్రాజెక్టు ఎగువ భాగంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టు అలుగు పొంగి పొర్లడంతో ఆయకట్టు రైతులు చూసి వెళుతున్నారు.

అలుగు పారుతున్న నల్లవాగు ప్రాజెక్టు


సౌకర్యాల కొరత.. ప్రజల వెత 2లో

అక్రమాలకు కళ్లెం.. అరకోటి ఆదాయం 16లో


కల్హేర్-మాసాన్‌పల్లి మధ్య కోతకు గురైన మళ్లింపు దారి

జాప్యం.. ఇదేమి దైన్యం!

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్, కల్హేర్, కంగ్టి

● పటాన్‌చెరు మండలం మల్కాపూర్‌కు వెళ్లేదారిలో వంతెన నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అయితే పనులు సకాలంలో ప్రారంభించనందుకు అధికారులు పనులను రద్దు చేశారు. మళ్లీ కొత్తగా టెండర్లు పిలిచారు. ప్రక్రియ పూర్తయినా ఇంకా పనుల ఒప్పందం పూర్తి కాలేదు.

● కొండాపూర్ మండలం మారేపల్లి నుంచి అనంతసాగర్‌కు వెళ్లే దారిలో వంతెనల పనుల్లో తాత్సారం సాగుతోంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు.

● జోగిపేట, వట్‌పల్లి రహదారులతోపాటు జహీరాబాద్ మండలం మల్‌చెల్మ, కోహీర్ మండలం గోటిగార్‌పల్లి మీదుగా వెళ్లేదారుల్లో వంతెన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. మళ్లింపు దారులు పూర్తిస్థాయిలో లేక ఆయా దారుల్లో వెళ్లే వాహనదారులు, పాదచారుల అవస్థలు చెప్పనలవికాదు.

● నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట, హన్మంతరావు పేట, కల్హేర్ మండలం మాసాన్‌పల్లి, మనూరు మండలం రాయిపల్లి, నారాయణఖేడ్, సిర్గాపూర్, కంగ్టి, మండలంలో 20 వరకు వంతెనలు ...మిగతా 7లో

● నత్తనడకన వంతెన నిర్మాణాలు
● కోతకు గురైన ప్రత్యామ్నాయదారులు
● ప్రయాణికుల అవస్థలు
● వేగంగా పనులు చేస్తే మేలు

సౌకర్యాల కొరత.. ప్రజల వెత

నిధులలేమి అసలు సమస్య... పట్టించుకోని అధికారులు

'పేరుకే అది పంచాయతీ గ్రామం. పట్టణ ప్రాంతాన్ని పోలి ఉంటుంది. 50 వేల జనాభాకు మించి ఉంటుంది. పారిశ్రామికప్రాంతం కావటంతో 80 శాతం మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే ఉంటారు. కానీ అందుకు అనుగుణంగా సౌకర్యాలు మాత్రం లేవు. ముఖ్యంగా రహదారుల పరిస్థితి, నీటి సరఫరా దారుణంగా ఉంది. పంచాయతీకి పరిశ్రమల నుంచి ఆదాయం ఉన్నా.. అవి సరిపోవటం లేదు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇస్తేనే సమస్య పరిష్కరించలేమని పాలకవర్గం, అధికారులు అంటున్నారు.'


నీటి కోసం ఓ కాలనీ వాసుల పడిగాపులు

న్యూస్‌టుడే, జిన్నారం

ఐడీఏ బొల్లారంలో 20 వరకు కాలనీలు ఉన్నాయి. సుమారు 10 వేల వరకు కుటుంబాలు ఉంటాయి. ఇక్కడ వలస కుటుంబాలే అధికం. 280 వరకు పరిశ్రమలు ఉండటమే దీనికి కారణం. అందుకే ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చి స్థిర పడిన కుటుంబాలు అధికంగా ఉంటాయి. ఐడీఏ బొల్లారం గ్రామాన్ని మినీ ఇండియాగా పిలుస్తారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన కార్మిక కుటుంబాలు ఇక్కడ ఉండటమే ఇందుకు కారణం. 10 ఏళ్లలో చాలా కాలనీలు పుట్టుకొచ్చాయి. ఇందుకు స్థానిక రాజకీయ పరిస్థితులే కారణం. అయితే కాలనీలు పెరిగినా అందుకు తగిన సౌకర్యాలు మాత్రం కానరావటం లేదు. దీనికి నిధుల లేమే కారణమని చెప్పక తప్పదు. 50 వేల జనాభా దాటిన ఐడీఏ బొల్లారం పారిశ్రామిక గ్రామం. పరిశ్రమలు అనుసరించిన పద్ధతుల వల్ల భూగర్భ జలాలు పూర్తిగా విషపూరితం అయ్యాయి. ఇక్కడి భూగర్భ జలాలు సాధారణ వాడకానికి కూడా పని చేయవు. చెరువులు, కుంటలు కూడా కాలుష్య జలాలతో నిండినవే. ఇటు వంటి పరిస్థితుల్లో మంజీరా నీటి సరఫరాకు పంచాయతీ శ్రీకారం చుట్టింది. హైదర్‌నగర్‌లోని మంజీరా సంపు నుంచి గ్రామానికి నీటి సరఫరా చేస్తారు. ఇక్కడి అవసరాలను బట్టి రోజుకు 16 లక్షల లీటర్ల నీటి సరఫరా అవసరం అని గుర్తించి జలమండలి మంజూరు చేసింది. అయితే ఇందులో ఎప్పుడు 10 లక్షల లీటర్ల సరఫరా దాటలేదు. పైప్‌లైన్‌ల లీకేజీ, మరమ్మతల సమస్యలు ఎప్పుడూ పంచాయతీని వేధిస్తుంది. ఇదే సమయంలో వచ్చే నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం కూడా లేదు. దీంతో 10 నుంచి 15 రోజులకు ఓసారి మంజీరా సరఫరా అయ్యే పరిస్థితి నెలకొంది. విధిలేని పరిస్థితిలో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు స్థానికంగా లభించే విషపూరితమైన నీటినే వాడుతున్నారు. తాగటానికి మాత్రం రూ.15 వరకు చెల్లించి 20 లీటర్ల డబ్బాను కొనుకుంటున్నారు. నాలుగైదు కాలనీలకు మంజీరా పైప్‌లైనే లేదు. అక్కడికి పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తారు. సరఫరా చేసే నీరు ఏ మూలకీ సరిపోదని అంటున్నారు.

మిషన్ భగీరథలో..

కాలుష్య ప్రభావ గ్రామం, వేలల్లో ఉన్న జనాభాను గుర్తించకుండా మిషన్ భగీరథలో ఐడీఏ బొల్లారం పేరును జలమండలి విస్మరించింది. అంతటా పనులు ప్రారంభమైనా ఇక్కడి పరిస్థితి ఏమిటని స్థానిక పాలకులు గగ్గోలు పెడుతూ అధికారుల చుట్టూ తిరిగారు. ఎమ్మెల్యే, ఇతర ప్రజా నాయకులతో సమావేశం నిర్వహించారు. రింగురోడ్డు లోపల ఉన్న ఈ గ్రామాన్ని పూర్తిగా విస్మరించటంతో సమస్య తీవ్రమైంది. చివరకు జలమండలి ఎండీ దానకిషోర్ గ్రామాన్ని స్వయంగా పరిశీలించారు. వెంటనే ఇక్కడ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చి వెళ్లారు. ఇక్కడి అవసరాలను బట్టి రోజుకు 20 లక్షల లీటర్ల నీటి అవసరం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

రహదారులు అస్తవ్యస్తం...

ఐడీఏ బొల్లారంలోని పలు కాలనీల్లో రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. సీసీ రహదారులు లేకపోవటంతో ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రాత్రింబవళ్లు తిరిగే కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. వైఎస్ఆర్ కాలనీలో అయితే సమస్య చాలా తీవ్రంగా ఉంటుంది. పంచాయతీ విడతల వారీగా సీసీ రహదారులను నిర్మిస్తున్నా ఇక్కడి సమస్యను తీర్చటం లేదు. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తే తప్పా రెండు మూడేళ్ల పంచాయతీ ఆదాయాన్ని పూర్తిగా వెచ్చించినా సమస్య పరిష్కారం కాదని అంటున్నారు. గతంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా రహదారికి నిధులు మంజూరు అయినట్లు ప్రకటించి ఇద్దరు ఎమ్మెల్యేలు భూమి పూజ కూడా చేశారు. చివరకు నిధులు రద్దు అయినట్లు చెప్పి పనులు చేయలేదు. సమస్యను ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక నిధులు ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇదే సమయంలో పారిశ్రామివాడలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అనేక రహదారులు జలమయంగా మారుతున్నాయి.


పంచాయతీ ట్యాంకర్‌తో నీళ్ల సరఫరా


వైఎస్ఆర్ కాలనీలో ప్రధాన రహదారి పరిస్థితి..

సమస్యలు నా దృష్టికి రాలేదు..: వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి

జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలో నీటి సమస్య విషయం నా దృష్టికి రాలేదు. వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈతో మాట్లాడుతం.. పైప్‌లైన్‌ల సమస్య ఉందా? లేక పై నుంచి ఇబ్బంది ఉందా? తెలుసుకుంటాం. సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తాం. వారం పది రోజుల్లో స్టాంప్ డ్యూటీ నిధులు మంజూరు కానున్నాయి. అవి రాగానే సమస్య ఉన్న ప్రాంతాల్లో సీసీ రహదారులు నిర్మించాలని పాలక వర్గానికి, అధికారులకు సూచిస్తాం. మిషన్ భగీరథ సమస్య గుర్తించి ఆరా తీస్తాం.

దుస్తుల వ్యాపారి అదృశ్యం

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డి పట్టణానికి చెందిన దుస్తుల వ్యాపారి అదృశ్యమయ్యారు. సంగారెడ్డి పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జి. సుమన్ (34) దుస్తుల వ్యాపారి. రెండేళ్లుగా స్థానిక రైతు బజారు పక్కనే అద్దె ఇంట్లో దుస్తుల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లిన సుమన్ తిరిగిరాలేదు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

అనారోగ్యంతో యువకుడి మృతి

డీఎస్సీ ప్రకటన రాకపోవడమేనని కుటుంబీకుల ఆరోపణ

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణం శాస్త్రీనగర్‌కు చెందిన సున్నం రామకృష్ణ(30) అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. అతని కుటుంబీకులు తెలిపిన ప్రకారం... ఖేడ్ పట్టణంలోని శాస్త్రీనగర్‌కు చెందిన అంజమ్మ లక్ష్మయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. లక్ష్మయ్య ఏడేళ్లకిందట అనారోగ్యంతో మృతిచెందగా అప్పటి నుంచి తల్లి అంజమ్మ కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను పోషిస్తోంది. ఇద్దరు కూతుళ్ల వివాహాలు చేశారు. రెండో కుమారుడు జ్ఞానేశ్వర్ తల్లికి తోడుగా కూలీ పనులు చేస్తూ కుటుంబ పోషణలో తోడ్పడుతున్నాడు. పెద్ద కుమారుడు రామకృష్ణ, చిన్నకుమార్తె భాగ్యలక్ష్మి 2014లో బీఎస్సీ, బీఎడ్ పూర్తిచేసి డీఎస్సీ కోసం సన్నద్ధమవుతున్నారు. డీఎస్సీ అని ప్రకటన వెలువడగానే రాత్రి పగలు తేడాలు లేకుండా చదువుతున్నారు. తరచూ డీఎస్సీకి సంబంధించిన ప్రకటనలు వెలువడుతున్నా నోటిఫికేషన్ వెలువడక పోవడంతో మనస్తాపానికి గురైన రామకృష్ణ నెలరోజులుగా సక్రమంగా భోజనం చేయకపోవడంతో అనారోగ్యానికి గురయ్యాడు. మూడురోజుల కిందట సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతిచెందాడు. అతడి మృతితో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


రోధిస్తున్న భాగ్యలక్ష్మి


రామకృష్ణ (పాతచిత్రం)


సిద్దాపూర్ తండాలో కొనసాగుతున్న వైద్యశిబిరం


రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్


ట్యాంకరు వద్ద నీటిని పట్టుకుంటున్న తండావాసులు


సరఫరా చేస్తున్న నీళ్లు ఇలా..

కోహీర్: అతిసారంతో బాధపడుతున్న సరిహద్దు ప్రాంతంలోని సిద్దాపూర్‌తండాలో వ్యాధిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మండల వైద్యాధికారి శ్రీధర్, వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి కాలానుగుణ వ్యాధులు, వాటి నివారణకు పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు. ట్యాంకరును ఏర్పాటు చేసి తండాకు నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే రంగు మారిన నీటిని పంపిణీ చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' అధికారుల దృష్టికి తీసుకురాగా వర్షాకాలం కావడంతో కొత్త నీరు వచ్చి చేరినందున ట్యాంకరు ద్వారా సరఫరా చేసే నీరు రంగు మారడం సహజమని అధికారులు పేర్కొన్నారు. ఈ నీటిని తాగడం వల్ల ఇబ్బంది ఉండదన్నారు. తండాలో మురుగు నిలవకుండా కందకాలు తవ్వుతున్నారు. నల్లాల వద్ద శుభ్రం చేస్తున్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది స్థానికులు అవగాహన కల్పిస్తున్నారు.


నీటి కోసం బావిలోంచి నీరును తోడుతున్న తండావాసులు

మందులు అందుబాటులో ఉంచుతాం: ఫరీదుద్దీన్

ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ ఆదివారం తండాను సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న వైద్యశిబిరాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. బాధితులు కోలుకునేంత వరకు అధికారులు తండాను వదిలి వెళ్లవద్దని ఆయన సూచించారు. మండల వైద్యసిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారితో చరవాణిలో మాట్లాడి, వ్యాధి పీడితులకు అవసరమైన అన్ని మాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఆత్మకమిటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల వైద్యాధికారి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, వైద్యసిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఈ రోడ్డుపై నడిచేదెట్లా?



సంగారెడ్డి మండలం కల్పగూరులో 6వ వార్డుకు వెళ్లాల్సిన రోడ్డు ఇది. చిన్నపాటి వర్షానికే నడవడానికి వీలులేకుండా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్య పరిష్కరించమని విన్నవించినా పట్టించుకోవడం లేదు.
– యాదవ యువజన సంఘం, కల్పగూరు

జిల్లాలో ప్రజలు పలు సమస్యలతో సతమతం అవుతున్నారు. 'ఈనాడు' పిలుపుతో వాట్సాప్ ద్వారా పలువురు సమస్యల చిత్రాలను పంపించారు. రోడ్లు, మురుగు కాలువల సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు.
– న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ, జహీరాబాద్ అర్బన్

మురుగు కాలువ నిర్మించండి



సంగారెడ్డి పట్టణం 18వ వార్డు పరిధిలోని సాయికృపా నగర్‌లో మురుగు కాలువలు సక్రమంగా లేవు. దుర్వాసనతో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. – రాజ్ కుమార్, సాయికృపానగర్, సంగారెడ్డి

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ



అందోలు- జోగిపేట నగర పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర థియేటర్ వీధిలోనిమురికి కాలువను శుభ్రం చేయడం లేదు. కాలువలోనే చెత్త వేస్తున్నారు. – రాఘవరెడ్డి, జోగిపేట

సీసీ రోడ్డు లేక ఇబ్బంది



సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డు పరిధిలో వీరభద్ర నగర్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. పురపాలక కార్యాలయంలో అనేక సార్లు విన్నవించిన పట్టించుకునే వారే కరవయ్యారు.
– బాలకృష్ణయ్య, వీరభద్రనగర్, సంగారెడ్డి

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు



సంగారెడ్డి పట్టణంలోని ఓడీఎఫ్ కాలనీ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్‌లో ఇళ్ల ముందు విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తీగలను మార్చాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.
– శోభ, శ్రీకృష్ణ నగర్, సంగారెడ్డి

సీసీ రోడ్డు తవ్వి వదిలేశారు



సంగారెడ్డి పట్టణం బ్రాహ్మణవాడలో సీసీ రోడ్డు మధ్యలో తవ్వి వదిలేశారు. చిన్నపాటి వర్షం కురిసినా.. రోడ్డుపై నీరు నిలుస్తోంది. సమస్య పరిష్కరించాలి. – రాకేష్, బ్రాహ్మణవాడ, సంగారెడ్డి

పౌర పాత్రికేయం

మీ చేతిలో సెల్‌ఫోన్ ఉందా? ఎక్కువ మందిని ప్రభావితం చేస్తున్న అంశాలను, విభిన్నమైన చిత్రాలను క్లిక్ మనిపించారా? వాటిని మీ పేరు, ప్రాంతం తదితర వివరాలతో మీరూ 'ఈనాడు'కు పంపొచ్చు.

వాట్సాప్ నంబరు:

80085 73235

గుంతల రోడ్లపై ప్రయాణమెలా?



సదాశివపేట పట్టణం ఎవరెస్ట్ కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డుపై గుంతలు ఉండడంతో చిరు వర్షానికే రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గుంతలను పూడ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.
– టి.భాస్కర్, ఎవరెస్ట్ కాలనీ, సదాశివపేట

పిచ్చి మొక్కలు తొలగించండి



సంగారెడ్డి పట్టణం రాజంపేటలోని హనుమాన్ మందిరం వద్ద మురుగు కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. పందుల బెడద ఎక్కువగా ఉంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. – కృష్ణ, రాజంపేట, సంగారెడ్డి

పటాన్‌చెరు

ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి జ్వరం వచ్చింది. దీంతో ఆసుపత్రిలో చేరారు. బంజారాహిల్స్‌లో ఉన్న ఓ కార్పొరేట్ ఆసుపత్రికి ఎప్పటిలాగే ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన ఆయనకు జ్వరం తీవ్రంగా ఉండటంతో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం జ్వరం తగ్గిందని ఆదివారం రాత్రి, లేక మరుసటిరోజు కానీ ఇంటికి వెళతారని అనుచరులు తెలిపారు.

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్:

సమస్య: పటాన్‌చెరు డీఈ కార్యాలయ పరిధిలో విద్యుత్తు తీగలు తెగిపోతున్నాయి. **-శర్మ, శిశుమందిర్‌కాలనీ**

సమాధానం: పాతవి గుర్తిస్తున్నాం కొత్త కండక్టర్లు వేసేలా చర్యలు తీసుకుంటాం.

-గోపాలరావు, విద్యుత్తు డీఈ

సమస్య: పటాన్‌చెరు పట్టణంలో ఇళ్లనుంచి నీరు బయటకు వదలిపెట్టడంతో ఇబ్బందులు పడుతున్నాం.

-భూ కైలాస్, జేపీకాలనీ

సమాధానం: ఇళ్లనుంచి బయటకు నీరు వదిలిపెడితే చర్యలు తీసుకుంటాం. **-గోపాల్, గ్రేటర్ ఎస్‌ఎస్**

సమస్య: పటాన్‌చెరు పట్టణంలో మురుగునీరు నిలిచిపోవడంతో దోమలబెడద ఎక్కువగా ఉంది.

-రాకేశ్, పటాన్‌చెరు

సమాధానం: సంబంధిత సిబ్బందికి వెంటనే మురుగు నీరు పారేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తాం.

-భోజరాజు, ఉపకమిషనర్

రహదారి విస్తరణ... అస్తవ్యస్తం

● జిన్నారం- అన్నారం రోడ్డు పనుల తీరు ● నత్తనడకను తలపిస్తున్న వైనం

న్యూస్‌టుడే, జిన్నారం

ఏడాదికి ముందే పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ప్రక్రియను ముగించాలి. కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా రహదారి విస్తరణ పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. జిన్నారం నుంచి అన్నారం వరకు రూ.8కోట్ల అంచనా వ్యయంతో విస్తరించే పనులు ముందుకు సాగటం లేదు. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి.. సమస్యను పలు పర్యాయాలు స్థానికులు అధికారులకు వివరించినా ఫలితం లేకుండా పోయింది.



రోడ్డు ఇరుపక్కలా తవ్వేసి వదిలేసిన జిన్నారం అన్నారం రహదారి



జంగంపేట శివారులో ప్రమాదకరంగా..

ఇరు పక్కలా తవ్వారు...

రహదారి విస్తరణలో భాగంగా ఇరు పక్కలా తవ్వేశారు. కొంత భాగం మెటల్ వేశారు. సుమారు 5 కిలో మీటర్ల పొడవునా ఇదే పరిస్థితి. దీంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు తరచుగా ప్రమాదాలకు గురౌతున్నారు. మొదట్లో విస్తరణ, అభివృద్ధి అన్నారు. తరవాత ఇరు పక్కలకు మాత్రమే తారు వేస్తామని చెబుతున్నారు. పనులకు భూమి పూజ చేసి... రూ.8 కోట్ల అంచనా వేశారు. తాజాగా అది రూ.5 కోట్లే అంటున్నారు. మంజూరైన నిధులతోనైనా పనులు జరుగుతాయంటే నత్తకే నడకను నేర్పే పరిస్థితి కనిపిస్తుంది. జిన్నారం, పరిసర గ్రామాల వారు హైదరాబాద్ వెళ్లటానికి ఈ మార్గం చాలా దగ్గరి దారి. లేకుంటే బొంతపల్లి కమాన్, లేదా వావిలాల, గడ్డపోతారం రహదారిలో వెళ్లాల్సి వస్తుంది. అన్నారంతో పాటు మేడ్చెల్ జిల్లా, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన వారు ఈ మార్గంలోనే రావటానికి ఇష్టపడతారు. అయితే ఏడాది కాలంగా పనులు జరగడం లేదు. కనీసం పాత రహదారి ఉన్నా ప్రమాదాలు జరుగకుండా ఉండేవని అంటున్నారు. రహదారి పొడవునా పంట పొలాలు ఉన్నా రైతులు ఎటువంటి ఆటంకాలు కలిగించకుండా సహకరించారు. కానీ సగం పనులు చేసి సమస్యలు సృష్టిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా జిన్నారం, జంగంపేట, అన్నారం, గాగిల్లాపూర్, తదితర గ్రామాల ఈ పనులు నిల్చిపోవడంతో చాలా ఇబ్బందులు ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఈ రహదారిలోనే ఇటుక బట్టీలు ఉన్నాయి. రోడ్డు ఇరు పక్కలా తవ్వకం వల్ల బట్టీలకు వచ్చే లారీలు బురదలో దిగబడి పోతున్నాయి.

సమస్యను పరిష్కరిస్తాం

–రవీంద్ర, ఆర్‌అండ్‌బీ ఏఈ

సమస్యను గుర్తించాం. గుత్తేదారు మూలంగా ఇది జరిగింది. మార్చి వరకే రోడ్డు పనులు పూర్తి కావాల్సి ఉంది. అదీ జరగలేదు. తిరిగి అనుమతుల కోసం పంపాం. ఈ వారంలో అనుమతులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాగానే ఇరు పక్కలా తారు వేస్తాం.

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్: దోసకాయ రూ.40, దొండకాయ 40, బంగాళదుంప 16, చామదుంప 35, టమాట 50, బెంగళూరువంకాయ 30, వంకాయ 40, తెల్లవంకాయ 40, క్యాబేజి(ఒకటి)20, క్యాలిఫ్లవర్(ఒకటి) 30, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 50, బెండకాయ 30, కాకరకాయ 30, చిక్కుడుకాయ 40, బీరకాయ 30, కీర 30, క్యారెట్ 50, బొబ్బరికాయ 30, బీన్స్ 40, సొరకాయ 15, బీట్‌రూట్ 40, నిమ్మకాయలు(6) రూ.10, మునగకాడలు(3) రూ.20

నియోజకవర్గ కన్వీనర్‌గా నర్సింగరావు

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరుకు చెందిన నర్సింగరావుని భాజపా నియోజకవర్గ కన్వీనర్‌గా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నియమించారు. ఈమేరకు భాజపా జిల్లా అధ్యక్షులు బుచ్చిరెడ్డి నర్సింగరావుకు నియామకపత్రం అందించారు. నర్సింగరావు మాట్లాడుతూ.. తనపై బాధ్యత ఉంచి పదవి ఇచ్చినందుకు భాజపా బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, ఓబీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, సహదేవ్, మన్నెరాజు, రాజు, మహేందర్, చంద్రయ్య, రాజన్‌సింగ్ పాల్గొన్నారు.

మానవత్వం మేలుకున్న వేళ..

న్యూస్‌టుడే, గుమ్మడిదల: దిక్కులేని ఓ మహిళ తనువు చాలించగా.. మేమున్నామంటూ ఇరుగు పొరుగు అండగా నిలిచారు. చివరి మజిలీని ముగించారు. గుమ్మడిదలలో ఆదివారం లలిత (21) అనారోగ్యంతో మృతి చెందారు. కట్టుకున్నవాడు వదిలేశాడు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మృతి చెందారు. సోదరుడు గత ఏడాది ప్రమాదంలో మృతి చెందాడు. ఆమె సోదరిల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. లలిత దిక్కుతోచని స్థితిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానికుడు ఎల్లయ్య ఆర్థిక సాయం అందించారు. శవాన్ని మోయడానికి సైతం ఎవరు లేని పరిస్థితి.. ఇరుగు పొరుగు మేమున్నామంటూ.. శవాన్ని శ్మశానవాటిక వరకు తీసుకుని వెళ్లి.. అంత్యక్రియలను పూర్తి చేశారు.



అనాథ మహిళ శవాన్ని మోస్తున్న మహిళలు

ఎంఎంటీఎస్ సమయాలు

పటాన్‌చెరు అర్బన్ : (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)



లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా: 4.25, 05.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

ప్రజా సమస్యలపై పోరాటం

బొంతపల్లి, గుమ్మడిదల: ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ధైర్యంగా ఉండాలని జిల్లా సీపీఐ కార్యదర్శి జలాలుద్దీన్ తెలిపారు. ఆదివారం బొంతపల్లి పార్టీ కార్యాలయంలో గుమ్మడిదల, జిన్నారం మండలాల సీపీఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జలాలుద్దీన్ మాట్లాడుతూ.. మండలాల వారీగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, నాయకులు స్వేచ్ఛరెడ్డి, సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి, మొయిన్‌బేగ్ పాల్గొన్నారు.

సేవల్లో యువజన సంఘాలు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు యువకులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని జడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన వందమంది యువకులు ఎస్ఆర్‌కే యువసేనలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణప్రాంతాల్లో యువకులు సంఘాలుగా ఏర్పడి సేవలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం గణేశ్‌గడ్డ ఆలయానికి పాదయాత్ర నిర్వహించారు.



ఎస్ఆర్‌కేలో చేరిన యువకులు

సంఘాలు - కార్యవర్గాలు

గుమ్మడిదల: గుమ్మడిదల మండల నాయీ బ్రాహ్మణ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు సురేష్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా గుమ్మడిదలకు చెందిన రాంచెందర్, ఉపాధ్యక్షులుగా వీరేశం (దోమడుగు), మహేశ్ (కానుకుంట), ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ (అన్నారం), కోశాధికారిగా యాదగిరి (గుమ్మడిదల), జిల్లా కార్యవర్గ సభ్యునిగా భద్రయ్య (బొంతపల్లి)లతో కమిటీ ఏర్పాటైందన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

సంగారెడ్డి రూరల్: పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పీఆర్‌టీయూ కంది మండల శాఖ అధ్యక్షుడు జక్కల యాదగిరి తెలిపారు. ఆదివారం కంది మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రేపు క్రీడా దినోత్సవ ర్యాలీ

సంగారెడ్డి మున్సిపాలిటీ: ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని రేపు ఉదయం 10 గంటలకు స్థానిక రాజీవ్ పార్కు నుంచి అంబేడ్కర్ మైదానం వరకు రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ సంగారెడ్డి పేరుతో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలి

మచేపల్లి, (కొండాపూర్): కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని భాజపా మండల అధ్యక్షుడు ఎ.ఎల్లయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మచేపల్లి తండాలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని, భాజపా బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బూత్‌కమిటీ అధ్యక్షుడు శివాజీ, భాజపా నాయకులు ప్రశాంత్, నరేశ్, గోపి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేయించుకోవాలి

రామచంద్రాపురం రూరల్: కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కమల్ అన్నారు ఈ మేరకు రామచంద్రాపురంలో కార్మికుల సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిస్థితులకు అనుగుణంగా జీతాల పెంపుదలపై నిత్యం చర్చలు జరగాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రమీలాగౌడ్, బాబు, కుత్బుద్దీన్, గిరిగౌడ్, నర్సమ్మ, మనోహర్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు

నేడు డయల్ యువర్ పురపాలక కమిషనర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: డయల్ యువర్ పురపాలక కమిషనర్ కార్యక్రమం సోమవారం ఉదయం 10-11 గంటల వరకు నిర్వహించనున్నట్లు కమిషనర్ కుమారస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్లు, మురుగు కాలువలు, పింఛన్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తదితర సమస్యలను పరిష్కారం సెల్ నంబర్ 80083 21666కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.


అన్నదానంలో ఎమ్మెల్సీ


పూజల్లో అంజిరెడ్డి


పూజల్లో తెల్లాపూర్ సర్పంచి

ఘనంగా గణపయ్యకు పూజలు


సత్కరిస్తున్న నిర్వాహకులు


పటాన్‌చెరు గౌతంనగర్ కాలనీలో..


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు, రామచంద్రాపురం మండల గ్రామాల్లో గణపతి పూజలు అందుకుంటున్నాడు. అన్ని గ్రామాల్లో అన్నదానాలు నిర్వహించారు. రామచంద్రారెడ్డినగర్‌లో ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఎంఐజీ కాలనీలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజిరెడ్డి పూజల్లో పాల్గొన్నారు. మయూరీనగర్, కాకతీయనగర్, తెల్లాపూర్ గ్రామపరిధి విద్యుత్తునగర్‌లో సర్పంచి సోమిరెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మార్కెట్‌యార్డు పక్కనే ఉన్న వెంకటేశ్వరకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పుష్పానగేష్ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్కెట్‌యార్డు అభివృద్ధి చెందితే ఈ కాలనీవాసులకు చాలామందికి ఉపాధి దొరికే అవకాశం ఉందని తెలిపారు. దీనితోపాటు కాలనీకూడా చాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: వినాయకచవితి నవరాత్రులు సందర్భంగా పటాన్‌చెరు పట్టణం గౌతం నగర్‌కాలనీలో వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగా ఆదివారం సంతానగణపతి యాగం నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శివునికి అంగరంగ వైభవంగా రుద్రాభిషేకం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా రజకసంఘం ఆధ్యక్షులు ఆధ్వర్యంలో అన్నదానాన్ని నిర్వహించారు. ఇందులో కూడా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పట్టణ శివారు సింపోని కాలనీలో ఏర్పాటుచేసిన మట్టివినాయకుని వద్ద కాలనీవాసులు అందరూ సుభిక్షంగా ఉండాలని, వర్షాలు రావాలని కోరుతూ.. రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆంజనేయులు, రవి, ధరమ్, సుధీర్ మిట్టల్, రాకేష్‌రెడ్డి, జగదీష్, సుధాకర్‌శర్మ, సుధాకర్, శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, రాంశుక్లా, నేష్, అమర్నాథ్, కల్యాణి, సురేష్, ఉమాకాంత్, రామారావు, రాఘవేందర్‌రావు, కె.సుధాకర్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం రూరల్ న్యూస్‌టుడే: కాలనీల్లో సంప్రదాయాలు కాపాడాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ అంజయ్యయాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం రామచంద్రాపురం రామచంద్రారెడ్డినగర్ కాలనీలో గణపతికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత కాలనీ సంక్షేమ సంఘాలపై ఉందని వివరించారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ అధ్యక్షులు పుష్పానగేష్ పాల్గొన్నారు.

జిన్నారం: పార్టీల నేతలు, ప్రజానాయకులు పూజలు చేసి మండపాల నిర్వాహకులను ఉత్సాహపరుస్తున్నారు. స్థానిక నేతలు కె బాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, హనుమంతరెడ్డి, లక్ష్మారెడ్డి, అనీల్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, భరత్‌చారి వేడుకల్లో పాల్గొన్నారు. హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఖాజీపల్లిలో గ్రామ నేతలు నవీన్, గద్దె చిన్న నర్సింహా, శ్రవణ్‌కుమార్, బీమా తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. ఊట్లలో నిర్వహించిన వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు డి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గడ్డపోతారం, చెట్లపోతారం వేడుకల్లో తెదేపా మండల అధ్యక్షుడు ఎంపీ అశోక్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. జిన్నారం, వావిలాల, సోలక్‌పల్లి, శివానగర్ గ్రామాల్లో సందడి నెలకొంది.

గుమ్మడిదల: గుమ్మడిదలలోని శ్రీసిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలలో యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాలొన్నారు. బొంతపల్లిలో వినాయకమండపాల వద్ద సందడి కనిపిస్తుంది. మంబాపూర్ రాక్ స్టార్ యువజన సంఘం సభ్యులు వినాయకమండపాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో హరిత వనాలు అవసరం


ఐడీఏ బొల్లారంలో నాటుతున్న మొక్కలు

ఐడీఏ బొల్లారం, జిన్నారం: పారిశ్రామిక గ్రామాల్లో హరితవనాల అవసరం చాలా ఎక్కువని ఐడీఏ బొల్లారం సైన్యం ఫౌండేషన్ అధ్యక్షుడు వి వేణుపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్‌లో మొక్కలు నాటారు. ప్రతి ఇంటి ముందు ఒక చెట్టైనా ఉండి తీరాలని సూచించారు. ఇప్పుడు తీసుకునే నిర్ణయం భవిష్యత్తుకు తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు హరిహరణ్‌రెడ్డి, నందు, రవికాంత్‌రెడ్డి, ప్రదీప్, యాదగిరి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఓటరు నమోదు కార్యక్రమం

జిన్నారం: ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తహసీల్దార్ కె శివకుమార్ పర్యవేక్షణలో సిబ్బంది అన్ని పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. జిన్నారంలో వీఆర్ఏ వెంకటేశ్ బృందం ఆదివారం పలు ప్రాంతాల్లో కొత్త ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓటరు నమోదు చేస్తున్నారు.


ఆర్సీపురం పూజల్లో కార్పొరేటర్


ఊట్ల గణేశ్ మండపంలో పూజలు..


గుమ్మడిదలలో పూజలు అందుకుంటున్న వినాయకుడు


ఐడీఏ బొల్లారంలో పూజలు అందుకుంటున్న గణనాథుడు


మట్టివినాయకుని వద్ద పూజలు...

నేడు సంగారెడ్డిలో ఇద్దరు మంత్రుల పర్యటన

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డిలో సోమవారం ఇద్దరు మంత్రులు పర్యటించనున్నట్టు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవం, కుల్బగూర్‌లోని పశువుల యార్డు, మండల కేంద్రమైన కందిలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో బాలికల, బాలుర వసతి గృహాలను మంత్రులు ప్రారంభించనున్నారని తెలిపారు.

నేడు డయల్ యువర్ ఎస్పీ

సంగారెడ్డి అర్బన్: డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్టు ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10-30 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ కార్యక్రమం ఉంటుందని నేరుగా సమస్యలను విన్నవించేందుకు 94409 01824కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎస్పీ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహిస్తామని వివరించారు.

ప్రశ్నించే గొంతులన్నీ ఏకం కావాలి: జూలకంటి



బహిరంగ సభలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



పాల్గొన్న దివ్యాంగులు

సంగారెడ్డి రూరల్: దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, దివ్యాంగుల పింఛన్ల పెంపు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించేందుకు ప్రశ్నించే గొంతులన్నీ ఏకం కావాలని సీపీఎంకు చెందిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. వికలాంగుల జాతీయ హక్కుల రాష్ట్ర మహాసభలు ఆదివారం పోతిరెడ్డిపల్లిలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అందరికీ విద్య, వైద్యం, పౌష్టికాహారం, స్వచ్ఛమైన నీరు ఉంటేనే వైకల్య జననాలు ఉండవని చెప్పారు. 98 శాతం దివ్యాంగులు పేద కుటుంబాల నుంచే వస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10.50 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, వీరంతా ఏకమై వారి సమస్యలను పరిష్కరించడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికి 40 శాతం జనాభాకు అక్షరజ్ఞానం లేదని చెప్పారు. గత పాలకుల విధానాల వల్లే దేశంలో పేదరికం ఇంకా ఉందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు మరింత పెరిగాయని తెలిపారు. ఎన్‌పీఆర్‌డీ ఆలిండియా ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ దివ్యాంగులను అవమానించేలా మాట్లాడినా, దాడులు, లైంగిక వేధింపులకు గురి చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ నిధుల్లో 5 శాతం దివ్యాంగులకు ఖర్చు చేయాలని కోరారు. సంక్షేమ పథకాల్లోని ఆర్థిక సహాయాన్ని పెంచాలని కోరారు. దివ్యాంగుల సమస్యలపై సీపీఎం పోరాటం చేస్తుందని తెలిపారు. రాజ్యసభలో సీతారాం ఏచూరి మాత్రమే దివ్యాంగుల సమస్యలపై మాట్లాడారని గుర్తుచేశారు. సభలో రాష్ట్ర కార్యదర్శి అడివయ్య, ఐద్వా రాష్ట్ర నాయకురాలు జ్యోతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS OFFER

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 77308 39945.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 49878.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77994 70139.

DISTANCE EDUCATION

University Admissions For BA Bcom Bsc MA Mcom Msc MBA MCA Maw Blisc Mlisc Ct: 9603937005.

JOB TRAINING

GST, Tally ERP9 Sales & Training @ Tally Institute Sanga Reddy -By Pass Road ✆ 8328676943, 9490784350

AYURVEDIC

AYHC ఆయుర్వేద పంచకర్మ క్లినిక్ @ 1999 నడుము, మెడ, వెన్నెముక సయాటికా కీళ్ల మోకాళ్ళ నొప్పులకు ఆపరేషన్ అవసరం లేకుండా అద్భుత చికిత్స @ నల్లకుంట హైదరాబాద్ 9652494045

HOUSE FOR SALE

Deendayal Nagar, Old Safilguda, North Facing Indp. Houses 112 Sq.ys 3 floors Ph: 8639859817, 9885796021.

JOBS

Wanted Sales & Senior Sales Executives work From your Own Home town, & Earn Fixed Salary+ TA+ Incentives. Freshers/ 3-4 Yrs Exp. Sale of School Softwares. Digital Teacher. ✆ 9100944520/ 9000073901

Ajax- FIORI Self Loaders, Operators Required. Call Future Builders, Kompally. 9666705042, 9701092332.

Wanted Salesman (2)/ Driver (2) for Patanjali. Location Secbad & Abids. Salary 10000 to 12000 Contact 9866256230

Wanted Senior Accountant M/F, Site Supervisor (BITU Men Roads Experience. Tipper Drivers @ Tupran. Ph: 9032229786/ 8886922228. Salary: 15K.

Wanted Experienced Sales/ Collection Executvies for DDF Partner of Bajaj Finance for 3Wheeler in & Around Zaheerabad & Sangareddy. Ph: 7993769101, 7207297354. Mail: hr@padmasai.in

Wanted Prod. Sup. Chemist Accountant Electrician 1-3 yrs Exp ✆ 9492921966 Email: production@apexhcp.in Nr. ICRISAT, PTC.

వర్నిలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు నందు శిక్షణ ఇచ్చి జాబ్ ఇప్పించబడును. Q: 8వ తరగతి ఆపైన. సం॥ ✆: 9490640409, 8978788537.

మీజిల్లాలోని కంపెనీలలో వర్క్ చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

Wanted: 9/8/7/6, తరగతులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు రాష్ట్ర సిలబస్‌కు అనుగుణంగా కోర్సుమెటీరియల్, రాయుటకు (E.M/ T.M) ✆ 040 - 23710657/ 8142399997

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (MALES). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ - 9030225252.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రిఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, నర్సింగ్ సిబ్బంది బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ (DMLT. B.Sc MLT) ఇంటర్వ్యూ తేది: 2-9-17, సమయం: 11am to 4pm, శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్, సంగారెడ్డి. Cont: 9849549216

FACULTY / TEACHERS

Teachers to Teach High School Social Studies & Primary Teachers in A Reputed School at Isnapur 'X' Road. Ptc. Mdl. ✆ 8686078899

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయండి: భాజపా



బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకుల చేరికలు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామానికి చెందిన తెరాస వార్డు సభ్యులు ఇద్దరితో పాటు మరో 50 మంది భాజపాలో చేరారు. వారినుద్దేశించి బుచ్చిరెడ్డి మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ ఇతర పార్టీలో ఉన్న అసంతృప్తి వాదులను పార్టీలోకి చేర్చుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. సెప్టెంబరు17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ. విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోచారం రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహ్మారెడ్డి, న్యాయవిభాగం రాష్ట్ర నాయకుడు పుల్లంగారి సురేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కసిని వాసు, మండల పార్టీ అధ్యక్షులు కల్పగూర్ పాపయ్య, చేరిన వారిలో వార్డు సభ్యులు కె. రమేశ్, ఏ. బాబు, తెరాస నాయకులు మహేశ్, నందు, సుదర్శన్, గోపాల్, నాగరాజు, లక్ష్మణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌లో నిరసన.. భూనిర్వాసితుల ధర్నా



నిరసన తెలుపుతున్న ఏఐడీఈఎఫ్ నాయకులు



ధర్నాలో పాల్గొన్న బాధితులు

సంగారెడ్డి టౌన్: రక్షణ రంగంలో ప్రైవేటు పెట్టుబడులను అనుమతించొద్దని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఓడీఎఫ్‌లో ఏఐడీఈఎఫ్ (ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ఆదివారం పరిశ్రమ ఆవరణలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేంద్ర రక్షణ మంత్రి అరుణ్‌జైట్లీ ఇక్కడికిపర్యటనకు రాగా.. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. స్థానికులకు, భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయుధ కర్మాగార ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాల్లో కోత విధించవద్దని కోరారు. 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు పింఛను సదుపాయం కల్పించాలన్నారు. పరిశ్రమలో కేంద్ర మంత్రి పర్యటన ఉంటే ప్రొటోకాల్ ప్రకారం తమకు ఆహ్వానం ఉండాలని, అది పాటించకపోవటం ఎంతవరకు సమంజసమని ఎద్దుమైలారం సర్పంచి దశరథ్ ప్రశ్నించారు. ఏఐడీఈఎఫ్ నాయకుల నిరసనకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం పరిశ్రమ శాఖ అధ్యక్షులు అర్జున్, నాయకులు మల్లేశం పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: పరిశ్రమ ఏర్పాటు కోసం భూములు కోల్పోయిన మాకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఓడీఎఫ్‌లో ఆదివారం ధర్నా చేశారు. 1982లో భూ సేకరణ సమయంలో ఒక పట్టాకు ఒక ఉద్యోగం అని హామీ ఇచ్చారని, దీని ప్రకారం 672 మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా మొదటి విడతలో 511 మాత్రమే ఇచ్చారని తెలిపారు. మిగతా 161 మందికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారి పేరిట కొందరు తప్పుడు పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమకు వచ్చిన అరుణ్‌జైట్లీని కలిసి తమ గోడు చెప్పుకొందామంటే అందుకు అనుమతించక పోవటాన్ని తప్పుపట్టారు. కార్యక్రమంలో ఎద్దుమైలారం, సింగపురం, క్యాసారం, చెర్యాలకు చెందిన నిర్వాసితుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

జాప్యం.. ఇదేమి దైన్యం!



కంగ్టి మండలం రాంతీర్థవద్ద మళ్లింపు దారి దుస్థితి

(మొదటిపేజీ తరువాయి) ఉన్నాయి. రూ.30 కోట్లకు పైగా నిధులు కేటాయింపులు చేసిన పనుల్లో వేగం కానరావడం లేదు. ఆయా వంతెనల పనులు ఏళ్ల నుంచి నత్తనడకన సాగుతున్నాయి. నారాయణఖేడ్ మండలం తుర్కపల్లితండా వంతెన పనులకు నిధులు మంజూరు కాలేదు. ప్రత్యామ్నాయ దారి ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

● ఖేడ్ నియోజకవర్గంలో.. కల్హేర్ మండలం మాసాన్‌పల్లిలో మధ్య, ఖానాపూర్- కృష్ణాపూర్ మధ్య, సంజీవన్‌రావు పేటలో మధ్యలో ఉన్న ప్రత్యామ్నాయ దారులు కోతకు గురి అయ్యాయి. ఇది ప్రజలకు శాపంగా మారుతోంది. ప్రయాణికుల దూరాభారంతోపాటు ఆర్థిక భారం పడుతోంది.

జిల్లాలో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో వంతెనలు నిర్మాణానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రూ.కోట్లాది నిధులు కుమ్మరించింది. 2014 డిసెంబరులో రహదారులు, వంతెనల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం దండిగా నిధులు కేటాయించింది. అయితే పనుల్లో తాత్సారం సాగుతోంది. టెండర్లు.. ఒప్పందాలు ఇలా పనులు దక్కించుకున్న తర్వాత గుత్తేదారులు ఇష్టానుసారం వ్యవహరించడంతో అంతులేని జాప్యం చోటుచేసుకుంటోంది. వంతెనల వద్ద ప్రత్యామ్నాయంగా రహదారులు నిర్మాణాలు తాత్కాలికంగా ఏర్పాట్లు చేస్తున్నా పలుమార్లు కురిసిన వర్షాలకు తరుచుగా కోతకు గురి కావడం వల్ల నరకయాతన తప్పడం లేదు. నిర్దేశించిన కాల పరిమితిలో ఏడాదిలోపు పనులు చేయాలని నిబంధనలు ఉన్నా, గుత్తేదారులు పట్టించుకోవడంలేదు. గతంలో కురిసిన వర్షాలకు హత్నూర మండలం పల్పనూర్ వద్ద మళ్లింపు దారిపై వెళుతున్న కారు కొట్టుకపోయిన విషయం తెలిసిందే. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా, యుద్ధప్రాతిపాదికన వంతెన నిర్మాణాల పనులపై ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు దృష్టి సారించాలని వాహన చోదకులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

38లో 18పూర్తి...!

జిల్లాలో 38 వంతెనల నిర్మాణాలకు రూ.98 కోట్ల నిధులను గత డిసెంబరు 2014లో మంజూరు అయ్యాయి. వీటికి రూ.37కోట్లు వెచ్చించారు. ఈ ఏడాదిలో పనులు మంజూరు చేస్తే అదే ఏడాదిలో పనులు పూర్తి చేయాలన్నది నిబంధనలు చెబుతున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ఏళ్ల నుంచి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పదింటివి శ్లాబ్ దశకు చేరాయి. మిగిలిన తొమ్మిది వంతెనలు వివిధ దశలో ఉండగా మిగిలిన ఒకటి పని రద్దు చేశారు. ఆయా పనికి ఇటీవల టెండర్లు పిలిచారు. టెండర్ పూర్తి చేయగా ఒప్పంద దశలో ఉంది.

● కంగ్టి మండలంలో కురిసిన వర్షాలకు వాగులు వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కంగ్టి-ఖేడ్ మార్గంలో నిర్మాణంలో ఉన్న వంతెనల వద్ద ఏర్పాటు చేసిన మళ్లింపు మార్గాలు దెబ్బతిన్నాయి. వారంరోజుల క్రితమే కురిసిన వర్షానికి బస్సులు నిలిచిపోయాయి. జూన్‌లో కురిసిన వర్షానికి వరద వచ్చి ఇదే మళ్లింపు మార్గం కోతకు గురి అయింది. దీంతో అధికారులు పాక్షిక మరమ్మతులు చేపట్టారు. ఈ పనులు తూతూ మంత్రంగా జరగడంతో అప్పట్లో కొంతకాలం ఆర్టీసీ బస్సులు నడవలేదు. అనంతరం వర్షాలు నిలిచిపోవడంతో బస్సులు నడిపారు. ప్రస్తుత వరదనీటికి అది మళ్లీ కోతకు గురైంది.

పనులు వేగవంతం చేస్తాం

– వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ జిల్లా అధికారి

జిల్లాలో 38 వంతెనల పనులకు 18 వంతెనలు పూర్తి చేశాం. మిగిలిన పనులు వివిధ దశలో ఉన్నాయి. ఆయా పనులు త్వరగా పూర్తి చేసేందుకు నెలవారీగా లక్ష్యం నిర్దేశించుకుని గుత్తేదారులకు పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చాం. ఆ దిశగా పనులు సాగుతున్నాయి. ఖేడ్ నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ దారులు మళ్లింపులు తరుచుగా కోతకు గురి కావడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాలు కావడం.. సర్వీస్ దారులు పటిష్ఠంగా లేకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. వర్షాలతో పనులకు ఆటంకం కలుగుతోంది. ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాం.

బిరబిరా..'భగీరథ'!



జహీరాబాద్ మండలం దిడ్గి వద్ద నీటి శుద్ధి కేంద్రం

(మొదటిపేజీ తరువాయి) పర్యవేక్షిస్తోంది. ఆ విభాగం ఆధ్వర్యంలో ఫేజ్- 1 కింద ఏ గ్రామంలో మినీ ట్యాంకులు, పైపులైన్లు అవసరం? అనేది అంచనాలు పూర్తి చేశారు. టెండర్లు సైతం పూర్తి చేశారు. ఆయా పనులకు జిల్లాకు రూ.335.41 కోట్ల నిధులను కేటాయించింది. ఆయా పనుల్లో తాత్సారం సాగుతోంది. మొదటగా న్యాల్‌కల్, ఝరాసంఘం, మునిపల్లి, మండలాలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. ఆయా మండలాలకు 105 ఓహెచ్‌ఎస్‌ఆర్‌ఎస్‌లు మంజూరు అయ్యాయి. వీటిలో 104లకు స్థలం ఎంపిక చేశారు. వీటిలో కేవలం 88 పనులు పూర్తి దశకు చేరాయి. మిగిలినవి సాగుతున్నాయి. మూడు మండలాల్లో 341.477 కిలో మీటర్ల మేరకు 182.368 కిలోమీటర్ల మేరకు పైపులైన్లు పనులు పూర్తి చేశారు. మిగిలినవి సాగుతున్నాయి. ప్రయోగాత్మక మండలాలు మినహా మిగిలిన మండలాల్లో ఫేజ్- 2 కింద అధికారులు విభజించారు. అందులో భాగంగా 23 మండలాల్లో 795 ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు అవసరం అవుతాయని అధికారులు గుర్తించారు. వాటిలో 551 వాటికి స్థలం ఎంపిక పూర్తి అయింది. ఇప్పటికే 451 ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల పనులు ప్రగతిలో ఉన్నాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో 2,276.51 కిలో మీటర్ల పైపులైన్ల పనులు అవసరం అని గుర్తించారు. ఆయా పనులు ఇంకా చేయాల్సి ఉంది. డిసెంబరు నాటికి ఇంటింటా నీటిపైపులైన్లు పనులు, మినీట్యాంకుల పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం శాఖ జిల్లా అధికారి చంద్రమౌళి స్పష్టం చేశారు. టెండర్లు .. పనుల ఒప్పందాల వంటి వల్ల పనుల్లో ఆలస్యం సాగిందని ఇక నుంచి పనుల్లో వేగం వంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

తాత్కాలిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెరాసకేవీ రాష్ట్ర బాధ్యుడు రూప్‌సింగ్

సిద్దిపేట, న్యూస్‌టుడే: అటవీశాఖలో పనిచేస్తున్న తాత్కాలిక, పొరుగుసేవల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం రాష్ట్ర బాధ్యుడు రూప్‌సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేటలో ఆదివారం అటవీ శాఖ కార్మికుల జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .అటవీశాఖ అధికారులు ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వకుండా కార్మికుల పొట్ట గొడుతున్నారని ఆరోపించారు. కార్మికులకు కనీసం వేతనం రూ.18,500 ఇవ్వాలని, బ్యాంకు ద్వారా చెల్లింపులు చేయాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలన్నారు. బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 1న ధర్నా: టీపీటీఎఫ్

సిద్దిపేట అర్బన్: నూతన పింఛను విధానం రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. సిద్దిపేటలోని సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛను ఉద్యోగుల బిక్ష కాదు- హక్కు అనే నినాదంతో సెప్టెంబరు 1న పింఛను విద్రోహదినం పాటిస్తూ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. నూతన పింఛను విధానంతో ఉద్యోగులు జీవితంపై భరోసా కోల్పోతున్నారని తెలిపారు. ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని సూచించారు. ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఇంద్రసేనారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జానకి రాములు, తిరుపతి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేడు నూతన పింఛను రద్దుకు ప్రదర్శన

సిద్దిపేట అర్బన్: నూతన పింఛను విధానం రద్దుకు ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేటలోని ఎన్‌జీవో భవన్ నుంచి ప్రదర్శనగా తరలి వెళ్లి కలెక్టరుకు వినతిపత్రం ఇస్తామని సంఘం నాయకుడు సత్యం తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నిఘానేత్రాలు.. తగ్గేను నేరాలు

(మొదటిపేజీ తరువాయి) ఏర్పాటు చేశారు.

గతంలో తగ్గిన చోరీలు

ఖేడ్ పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే మదీనా కాంప్లెక్స్, సత్తార్ మార్కెట్‌లలో ఇరువైపులా గతంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కిసాన్ ట్రాన్స్‌పోర్టు ఎదుట, పోలీసుఠాణా మార్గంలో, కూరగాయల మార్కెట్‌లో కలిపి మూడుచోట్ల ఏర్పాటయ్యాయి. వాటిని జనవరిలో ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించి వ్యాపారులకు అవగాహన కల్పించారు. వీటిని ఏర్పాటు చేశాక చోరీలు జరగకపోవడం గమనార్హం.

ఠాణాల్లో ఏర్పాటు

ఖేడ్ డివిజన్ పరిధిలోని పునర్విభజనలో భాగంగా ఏర్పాటైన నాగిల్‌గిద్దా, కల్హేర్ కొత్త పోలీసు ఠాణాల్లో మినహా మిగిలిన అన్ని ఠాణాల్లో సీసీ కెమెరాలను ఏడాదికిందటే ఏర్పాటు చేశారు. సర్కిల్ పరిధిలో ఖేడ్, మనూరు, కంగ్టి సర్కిల్ పరిధిలోని సిర్గాపూర్, కంగ్టి ఠాణాల్లో రెండేసి చొప్పున సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఠాణాల్లో ఎస్సై గదిముందు భాగంలో రిసెప్షన్ కేంద్రాల్లో కెమెరాను ఏర్పాటు చేశారు.

వ్యాపారులూ ఏర్పాటు చేసుకోవాలి

–యాదగిరిరాజు, డీఎస్పీ, ఖేడ్

పట్టణంలోని పెద్దపెద్ద వ్యాపారులు తమతమ దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. కొన్ని దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్నారు. మిగిలిన వారు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి, శివాజీకూడలిలో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని ఎస్సైకి సూచించాం. సోమవారం సాయంత్రం వరకు సంగారెడ్డి-నాందేడ్-అకోలా 161వ జాతీయ రహదారిపై కల్హేర్ మండలంలోని మాసానిపల్లి కూడలిలో నాలుగు కెమెరాలను ఏర్పాటు చేయిస్తాం.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

ఇద్దరికి తీవ్రగాయాలు



ఘటనాస్థలంలో కారు

కొండపాక: రహదారిపై నిలిపి ఉంచిన లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక శివారులోని రాజీవ్‌రహదారిపై ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ జిల్లా గన్నేరువరానికి చెందిన బత్తిని రాజమల్లు(26) తన అన్న శేఖర్(28) విదేశం నుంచి వస్తుండడంతో గ్రామానికి చెందిన స్నేహితులు మహంకాళి అనిల్(28), కూర సంతోష్(27)తో కలిసి కారులో హైదరాబాద్ వెళ్లారు. నలుగురు స్వగ్రామానికి తిరిగి వస్తుండగా కొండపాక శివారులోని మెదక్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో రాజీవ్ రహదారిపై నిలిపివున్న ఇనుపచువ్వల లారీని అదుపుతప్పి ఢీకొంది. లారీలోని ఇనుపచువ్వలు కారులోకి దూసుకుపోయాయి. ప్రమాదంలో సంఘటన స్థలంలోనే అనిల్, రాజమల్లు అక్కడికక్కడే మృతిచెందారు. శేఖర్, సంతోష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్ క్షతగాత్రులను బయటకు తీసి సిద్దిపేటలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. టోల్‌గేట్ అంబులెన్స్ సిబ్బంది బాల్‌రాజు తదితరులు పోలీసుల సహకారంతో లారీ కింది నుంచి కారును ఎంతో శ్రమించి బయటకు తీశారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు సమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.





మృతులు అనిల్, ↑ ↓ రాజమల్లు



క్షతగాత్రుడు రాజశేఖర్

నిరంతర నిఘా..!



● గొర్రెల యూనిట్ల పంపిణీ, సద్వినియోగంపై దృష్టి

● కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు

తెలంగాణ రాష్ట్రం మాంసం ఎగుమతికి కేంద్రం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇదే ఉద్దేశంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే గొర్రెల యూనిట్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రూ.కోట్లు వెచ్చించి అమలు చేస్తున్న కార్యక్రమం సజావుగా సాగితేనే ఫలితం ఉంటుంది. యూనిట్ల పంపిణీ, లబ్ధిదారులు వినియోగించుకుంటున్న తీరుపై నిరంతర నిఘా ఉంటేనే వెచ్చించిన నిధులతో లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది. దీన్ని గుర్తించిన ప్రభుత్వం జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కమిటీలను ఏర్పాటు చేస్తూ పాలనాధికారి మాణిక్కరాజ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం జిల్లాలో 16వేల కుటుంబాలు గొర్రెల పెంపకం వృత్తిలో ఉన్నాయి. దీనిపై గతంలోనే గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించారు. లబ్ధిదారుల గుర్తింపు కోసం గ్రామ సభలు నిర్వహించారు. మొత్తం లబ్ధిదారులను ఏ, బీ గ్రూపులుగా విభజించారు. లాటరీలో పేర్లు వచ్చిన వారిని ఏ గ్రూపులో చేర్చి ఈ సంవత్సరమే గొర్రెల యూనిట్లు అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. లాటరీలో పేర్లు రానివారిని 'బి' గ్రూపులో చేర్చారు. వీరికి వచ్చే సంవత్సరం గొర్రెలను అందజేయాలన్నది లక్ష్యం. ఈ సంవత్సరం 15,551 మందికి, వచ్చే సంవత్సరం 15,341 మందికి గొర్రెల యూనిట్ల పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది.

పంపిణీ తీరు ఇలా..

ఈ సంవత్సరం మొదటి విడత కింద ప్రభుత్వం గొర్రెల యూనిట్ల కోసం ఇప్పటికే జిల్లాకు రూ.21.10 కోట్లు విడుదల చేసింది. జూన్ 20న పథకాన్ని సంగారెడ్డిలో శాసనమండలి అధ్యక్షులు స్వామిగౌడ్, మిగతా నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంవత్సరం లక్ష్యం 15,551 యూనిట్లు కాగా ఈ నెల 20 వరకు 3,646 యూనిట్లు మాత్రమే గ్రౌండింగ్ చేశారు.



మండల, జిల్లా స్థాయి నిఘా కమిటీలు

గొర్రెల యూనిట్ల పంపిణీని వేగవంతంతో పాటు లబ్ధిదారులకు ఆరోగ్యవంతమైన గొర్రెల పంపిణీ, పంపిణీచేసిన గొర్రెలను సద్వినియోగం చేసుకోవటం ద్వారా వారి ఉపాధికి బాటలు వేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వం మండల, జిల్లా స్థాయిలో నిఘా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలనాధికారికి నిఘా కమిటీల ఏర్పాటు బాధ్యతను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. మండల కమిటీలో తహసీల్దార్ అధ్యక్షుడిగా ఎంపీడీఓ సభ్యుడిగా పశువైద్యాధికారిని కన్వీనర్‌గా నియమించారు. జిల్లా స్థాయిలో సంయుక్త పాలనాధికారి అధ్యక్షుడిగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సభ్యులుగా, పశుసంవర్ధక శాక శాఖ జేడీ కన్వీనర్‌గా కొనసాగనున్నారు.

కమిటీ దృష్టి సారిస్తేనే సత్ఫలితాలు


గొర్రెల యూనిట్‌కు ప్రభుత్వం రూ.1.25లక్షలు కేటాయించింది. అందులో బీమా, రవాణా, దాణా తదితర ఖర్చులు పోను 20 గొర్రెలు, ఒక పొట్టేలుతో యూనిట్ కొనుగోలుకు రూ.1.11 లక్షలు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్, కర్నూలు, కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలకు జిల్లా నుంచి గొర్రెల కొనుగోలుకు అధికారుల బృందాలు వెళ్లాయి. ప్రభుత్వం నిర్ణయించిన యూనిట్ ధరకు గొర్రెల కొనుగోలు విషయంలో ఆయా బృందాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ధర విషయంలో అమ్మకందారులను ఒప్పించేందుకు బేరసారాలు చేయాల్సి వస్తోంది. అంతేకాకుండా కొనుగోలు చేసిన గొర్రెలకు వెంటనే బీమా, వాటిని రవాణా తదితర ప్రక్రియ పూర్తిచేసేందుకు సమయం ఎక్కువగా పడుతోంది. వీటన్నింటిపై కమిటీ దృష్టి సారించటంతో పాటు సిబ్బంది అక్రమాలకు పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఆయా కమిటీలపై ఉంటుంది.

పాలనాధికారి ఆదేశాల మేరకు చర్యలు

– డా.రామారావు రాథోడ్, పశుసంవర్ధక శాఖ జేడీ

గొర్రెల యూనిట్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పాలనాధికారి ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. యూనిట్ల పంపిణీ విషయంలో సమస్యలు తలెత్తకుండా చూసేందుకు నిఘా కమిటీలు ఏర్పాటు చేస్తూ పాలనాధికారి ఉత్తర్వులు జారీచేశారు. యూనిట్ల గ్రౌండింగ్‌కు సంబంధించి జాప్యం లేకుండా సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు కమిటీలు నిర్ణయం తీసుకునే వీలుంటుంది.

జిల్లాలో గొర్రెల పెంపకానికి అనువుగా ఉన్న గ్రామ పంచాయతీలు	433
జిల్లాలో మొత్తం గొర్రెల పెంపకందారుల సంఘాలు	503
గొర్రెల యూనిట్ల పంపిణీకి ఎంపికైన లబ్ధిదారుల సంఖ్య	30,896
ఈ సంవత్సరం పంపిణీ లక్ష్యం	15,551 యూనిట్లు
ఇప్పటివరకు పంపిణీచేసినవి	3,646 యూనిట్లు



జడ్పీ కార్యాలయం సమీపంలోని వ్యాపార దుకాణాలు

బకాయిలపై పట్టింపు లేదు

టెండరులో దుకాణాలను దక్కించుకొని వ్యాపారాలు చేస్తువారు నెల నెలా బిల్లులు చెల్లించాలి. కానీ బకాయిలు భారీగా పేరుకుపోయాయి. నెలకు రూ.300 నుంచి రూ.18, 100 వరకు అద్దెతో కొనసాగుతున్న దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. ఏళ్ల నుంచి బకాయిలు పేరుకుపోతున్నా.. ప్రత్యేకంగా వసూలు చేసే చర్యలు కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. 2017 జులై వరకు రూ.71.84 లక్షల బకాయిలు ఉండగా.. రూ.36.39లక్షలు మాత్రమే వసూలు చేశారు. ఇంకా రూ.35.45 లక్షల బకాయిలు ఉన్నాయి.

వసూలు చేస్తాం..

– రవి, జడ్పీ సీఈవో, సంగారెడ్డి

జడ్పీకి సంబంధించిన మొండి బకాయిలను వసూలు చేయాలని ఇటీవల నిర్వహించిన జడ్పీ స్థాయీ సంఘం సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో చర్చించాం. టెండర్ల కాల పరిమితి ముగిసినందున మళ్లీ టెండర్లు పిలుస్తాం. వ్యాపారులు సహకరించకుంటే రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించడానికి వెనకాడం.

గడువు మీరినా..

● రూ.35.45 లక్షల బకాయిలు

● ఆదాయానికి గండికొడుతున్న వ్యాపారులు

టెండర్లు పిలవరా?

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

జిల్లా ప్రజా పరిషత్‌కు ప్రత్యేక ఆదాయ వనరులుగా వ్యాపార దుకాణాల సముదాయ ఆస్తులు ఉన్నాయి. కానీ జడ్పీ ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో ఆదాయానికి గండి పడుతోంది. అసలే జడ్పీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదాయం రాకపోవడం వల్ల జడ్పీటీసీలు తీవ్ర ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జడ్పీకి సంబంధించిన దుకాణాలకు టెండర్ల గడువు కాలపరిమితి మూడేళ్ల వరకు మాత్రమే ఉంది. కాలపరిమితి ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం జడ్పీ అధికారులు చర్యలు తీసుకోవాలి.. కానీ ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు. మళ్లీ టెండర్లు పిలిస్తే ఆదాయం పెరిగే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు.

సంగారెడ్డి పట్టణంలో..

● సంగారెడ్డి పట్టణంలో జడ్పీకి చెందిన 28 వ్యాపార దుకాణాలు ఉన్నాయి.

● వీటిలో జడ్పీ కార్యాలయం సమీపంలో నాలుగు దుకాణాలు ఉన్నాయి. పాత పాత బస్టాండ్ సమీపంలో శివాజీ నగర్ దారిలో 24 దుకాణాలు ఉన్నాయి. వీటిలో రెండు దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన 26 దుకాణాల్లో వ్యాపారం జోరుగా సాగుతోంది.

● దుకాణాలు పట్టణ ప్రధాన దారుల వెంట ఉండటం వ్యాపారులకు కలిసి వస్తోంది. 1వ నంబరు నుంచి ఏడో నంబరు వరకు ఉన్న దుకాణాలను టెండర్ల ద్వారా వ్యాపారులు దక్కించుకున్నారు. 2007 - 2010 వరకు కాలపరిమితితో వీరికి దుకాణాలు దక్కాయి.

● 8-24వ నంబరు వరకు ఉన్న దుకాణాల కాలపరిమితి 2013- 2016గా ఒప్పందం ఉంది. గడువు ముగిసినా మళ్లీ టెండర్లు పిలవలేదు. నిబంధనల ప్రకారం మూడేళ్లకోసారి టెండర్లు పిలిచి దుకాణాలను అప్పగిస్తే జడ్పీకి ఆదాయం పెరిగే అవకాశం ఉన్నా.. ఆ దిశగా చర్యలు లేవు.



సంగారెడ్డి పాత బస్టాండ్ వద్ద జడ్పీకి చెందిన దుకాణాల సముదాయం

జడ్పీ నివాస గృహాలలోనూ..

సంగారెడ్డిలోని అస్తబల్‌కు వెళ్లే మార్గంలో జడ్పీకి సంబంధించిన నివాస గృహ సముదాయాలు ఉన్నాయి. పంచాయితీ రాజ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ఆ నివాస గృహాల్లో ఉంటున్నా.. నెలనెలా బకాయిలు చెల్లించడం లేదు. ఇలా ఏళ్ల నుంచి ఇక్కడ బకాయిలు పేరుకుపోయాయి. జులై 2017 వరకు రూ.6.63 లక్షల బకాయిలు ఉండగా.. రూ.4.93 లక్షల బకాయిలు మాత్రమే జడ్పీకి జమయ్యాయి.



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రాములు

నైపుణ్యానికి మెరుగులు.. జాతీయ స్థాయికి పరుగులు

న్యూస్‌టుడే, నారాయణఖేడ్ రూరల్

సిర్గాపూర్‌కు చెందిన రాములుది వ్యవసాయ కుటుంబం. . వీరికి పంటలే జీవనాధారం. ఇతను చిన్నప్పటి నుంచి మార్షల్‌ఆర్ట్స్‌పై ఆసక్తి పెంచుకున్నాడు దానికి అనుగుణంగా నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకుని ముందుకు సాగుతున్నారు. పట్టుదలతో సాధన చేసి కిక్‌బాక్సింగ్‌లో రాణిస్తున్నారు. ఏంఏ వరకు చదివిన ఇతను 2015లో బ్లాక్ బెల్ట్‌ను సాధించారు. తనకు వచ్చిన విద్యను నలుగురికి పంచాలనే ఉద్దేశంతో విద్యార్థులకు, మహిళలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు

ప్రతిభకు గుర్తింపు

● 2015 అమృత్‌సర్‌లో జరిగిన జాతీయ స్థాయిలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ పాల్గొని బంగారు పతకం సాధించారు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చినా ఆర్థిక ఇబ్బందులతో వెళ్లలేకపోయారు. సెప్టెంబరులో జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రిఫరీగా వ్యవహరించారు.

● 2016లో అమృత్‌సర్, నాసిక్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రిఫరీగా వ్యవహరించారు.

● రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో నాలుగు సార్లు బంగారు పతకం సాధించారు.

క్షణికావేశాలు వద్దు.. లక్ష్యాన్ని మరవొద్దు..!



- వివాదాలతో విద్యార్థులపై కేసులు
- స్నేహపూరిత ప్రవర్తనే మేలు
- ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి
- ఉన్నత చదువులతోనే ఉత్తమ భవిత


● పుల్కల్ మండలం వెండికోల్‌కు వెళ్తున్న కళాశాల బస్సును వెంకట కిష్టాపూర్‌కు సమీపంలో కొందరు విద్యార్థులు అటకాయించి.. నిలిపివేశారు. విద్యార్థినులపై గుర్తుతెలియని పౌడర్ చల్లారు. దీంతో విద్యార్థినులు భయాందోళనకు గురయ్యారు. ఓ విద్యార్థిని స్పృహతప్పి పడిపోయింది. వెంటనే ఆమెను 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కళాశాల యజమాని పుల్కల్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేసి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరిలో చదువుకుంటున్న వారు ఉన్నారు.

● కందిలో వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు, విద్యార్థినులు మధ్య గొడవ చోటు చేసుకుంది. ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి.. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులను దూషించాడు. విషయం తెలుసుకున్న అదే కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు యువకులు కలిసి.. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై దాడి చేశారు. దీంతో పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. ఈ రెండు ఘటనలు వేర్వేరు ప్రాంతాల్లో ఒకే రోజు చోటుచేసుకున్నాయి.



న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

యువత తలచుకుంటే సాధించలేనిది లేదు. కొండల్ని సైతం పిండి చేసే సత్తా వారిది. దేశ జనాభాలో యువతే అధికం.. అందుకే దేశ భవిత వారిపైనే ఆధారపడి ఉంది. వారు సన్మార్గంలో పయనిస్తే వారికి.. దేశానికి ప్రయోజనం.. లేదంటే విలువైన యువశక్తి నిరుపయోగంగా మారుతుంది. అందుకే యువత లక్ష్యాలను విస్మరించవద్దు.. చదువే ధ్యాసగా సాగుతూ.. ఇతర రంగాలలోనూ రాణించాలి. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో వారేంటో నిరూపించుకోవాలి. తల్లిదండ్రులు, గురువులు, ఊరికి.. దేశానికి మంచి పేరును తీసుకురావాలి. చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలి. రాజధాని హైదరాబాద్ నగరానికి సమీపాన ఉన్న సంగారెడ్డి జిల్లాలో ఇంజినీరింగ్, ప్రతిష్ఠాత్మక ఐఐటీ, వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇక్కడ ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు ఆందోళనకరం.. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

– తిరుపతన్న, డీఎస్పీ, సంగారెడ్డి



ఉన్నత చదువుల కోసం విద్యార్థులు కళాశాలకు వస్తారు. ఇక్కడ చదువుతో పాటు జీవితంలో స్థిరపడే అంశాలపై విద్యార్థులు చర్చించుకోవాలి. ర్యాగింగ్‌కు పాల్పడితే జీవితం అంధకారం అవుతుంది. ఈ విషయాన్ని మరవొద్దు. ఒక్కసారి ర్యాగింగ్ పేరుతో కేసు నమోదైతే.. ఎక్కడా ఇతర కళాశాలల్లో తిరిగి ప్రవేశం లభించదు. ర్యాగింగ్ కమిటీల ద్వారా కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసుకోవాలి. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి, సీనియర్లు, జూనియర్లను వేధించడం చట్ట రీత్యా నేరం.

చట్టం ఏం చెబుతోంది..?

● సీనియర్లు జూనియర్లను వేధిస్తే ర్యాగింగ్ నిరోధక చట్టం 1997 ప్రకారం శిక్షార్హులవుతారు. తోటి విద్యార్థులు భయపెట్టే చర్యలకు పాల్పడినా, అవమానించినా.., లైంగికంగా వేధించడం, గాయపరచడం, మానసికంగా వేధించడం, తదితర నేరాలు ఈ చట్టం పరిధిలోకి వస్తాయి.

● విద్యాసంస్థ ఆవరణలో, బయట.. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం ఓ ఆయుధంగా మారింది.

● వేధింపులకు పాల్పడిన వారికి ఆరునెలలు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా.. లేదా రెండు విధించే అవకాశం ఉంది.

● క్రిమినల్ నేరమైతే ఏడాది జైలు శిక్ష, రూ. 2వేలు జరిమానా విధిస్తారు.

● ర్యాగింగ్ చేసి.. గాయపర్చితే.. రూ.ఐదు వేల జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష , లేదా రెండూ విధించే అవకాశం ఉంది.

● కిడ్నాప్, అత్యాచారానికి పాల్పడితే రూ.10 వేలు జరిమానా, ఐదేళ్ల జైలు శిక్ష, లేదా రెండు శిక్షలు అమలు చేసే వీలుంది.

● ర్యాగింగ్ చట్టం కింద శిక్ష పడిన విద్యార్థి, విద్యార్థినులలో ఎవరినైనా విద్యాసంస్థ నుంచి డిస్మిస్ చేస్తారు. ఆరునెలలపాటు శిక్ష అనుభవిస్తే మరో విద్యాసంస్థలలో ప్రవేశానికి అనర్హులవుతారు.

ర్యాగింగ్ నివారణకు కమిటీలు

ఇంజినీరింగ్ కళాశాలలో విధిగా ర్యాగింగ్ కమిటీని నియమించాలి. ఐదుగురితో కమిటీని నియమిస్తారు. కళాశాల ఆవరణలో, బయట ఈ కమిటీలు ర్యాగింగ్‌కు పాల్పడిన వారుంటే పిలిచి కౌన్సిలింగ్ ద్వారా మార్పు వచ్చేలా కృషి చేస్తారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యపరుస్తూ.. వారు చదువులో రాణించేలా ప్రోత్సహించాలి. కానీ చాలా కళాశాలల్లో ఈ కమిటీలు నామమాత్రమయ్యాయి.

తల్లిదండ్రుల ఆశయాలను మరవొద్దు

– అనిల్, వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, కంది



తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలి. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలి. ప్రతి విద్యార్థికి ఓ ఆశయమంటూ ఉండాలి. ఎలాంటి సందర్భంలోనైనా సహ విద్యార్థులపై దాడులకు, దూషణకు దిగవద్దు. దాడులకు దిగితే భవిష్యత్‌లో చోటు చేసుకునే పరిణామాలతో జీవితం అంధకారమవుతుంది.

కుటుంబ సభ్యుల్లా మెలగాలి

– వసుంధర, వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, కంది



పల్లె, పట్టణం అనే తేడా లేకుండా.. సుదూర ప్రాంతాల నుంచి ఉన్నత ఉద్యోగాలే లక్ష్యంగా కళాశాలకు వస్తున్నాం. ఇక్కడ ఓ కుటుంబంలోని అన్నదమ్ముల్లా, అక్కాచెల్లెల్లా మెలిగితే బాగుంటుంది. కలిసి మెలిసి ఉంటే చదువుకు సంబంధించిన ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు. అప్పుడే కళాశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు వస్తుంది. మనలో ఎక్కువ మంది ఆరుగాలం శ్రమించే రైతుల కుటుంబాలకు సంబంధించినవారే ఉన్నారు. మన కుటుంబ నేపథ్యాలను మరవొద్దు.

నూతన పరిశోధనలపై దృష్టి సారించాలి

– డాక్టర్ రమేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సంగారెడ్డి



గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు, విద్యార్థులు అత్యధికంగా వ్యవసాయ ఇంజినీరింగ్ కోర్సులు చేస్తారు. వారికి గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు పడే బాధలు తెలిసి ఉంటాయి.. ఎన్నో ఆశలు.. ఆకాంక్షలతో ఇక్కడి వస్తారు. నిజ జీవితంలో వారు అనుభవిస్తున్న బాధలను గ్రహించి పట్టుదలను పెంచుకోవాలి. పల్లెప్రాంతాల్లోని రైతుల బాధలను దూరం చేసేందుకు నూతన పరిశోధనలపై దృష్టి సారించాలి. ఇందుకు కళాశాలను చక్కటి వేదికగా మార్చుకోవాలి.

అవగాహన సదస్సులు నిర్వహిస్తాం..

– ఈశ్వర్ ప్రసాద్, ప్రిన్సిపల్, సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ



జేఎన్‌టీయూ కళాశాలలో తొలి ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. మా కళాశాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఏ కళాశాలలో అయినా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా విద్యార్థులు జాగ్రత్త వహించాలి. మంచితోనే ఏదైనా సాధించగలం.. విద్యార్థులు బృంద చర్చలతో చదువుకు సంబంధించిన అవగాహనతో పాటు.. సమాజంలో ఎలా మెలగాలి.. జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలంటే ఏం చేయాలనే ఆలోచనలు పెంపొందుతాయి. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. కళాశాలలో ఎలాంటి గొడవలు జరిగినా ఆ కమిటీ పూర్తి బాధ్యత వహిస్తుంది.



పచ్చ 'తోరణం'.. ఆహ్వానం

జహీరాబాద్ అర్బన్: చరిత్రకు సజీవ సాక్షంగా నిలిచే గ్రామ ముఖద్వారానికి తీగ అల్లుకు పోవడంతో పచ్చతోరణాన్ని తలపిస్తోంది. జహీరాబాద్ మండలం డిడ్గి గ్రామంలో నిజాం నవాబుల కాలంలో నిర్మించి గౌని (గ్రామ ముఖద్వారం) తీగలతో ఇటీవల కురిసిన వర్షానికి పచ్చగా మారి ఆకర్షణీయంగా దర్శనమిస్తోంది. పంచాయతీ కార్యాలయం, దేవాలయ ప్రాంగణంలో హరిత తోరణం కనువిందు చేయడంతో స్థానికులు ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తున్నారు.

నే ఆడితే.. లోకమే చూడదా!

పచ్చని పంట పొలం.. చుట్టూ భవనాలు.. మధ్యలో నెమలి పురివిప్పి నాట్యం చేస్తుంటే ఆ దృశ్యం నయనానందకరంగా ఉంటుంది కదా.. సంగారెడ్డి జిల్లా గొల్లగూడెం గ్రామంలో ఓ మయూరం పొలాల్లో నాట్యమాడుతూ.. 'ఈనాడు'కు కెమెరాకు చిక్కింది. అటుగా వెళుతున్న రైతులు ఈ చిత్రాన్ని చూసి కష్టాలు మర్చిపోయారు.

– చిత్రం: ఈనాడు, సంగారెడ్డి



పక్కనే ఉంటారు... పని పడతారు!



- ఆకతాయిలూ పారాహుషార్
- మండపాల పరిసరాల్లో 'షి' బృందాలు
- సాధారణ దుస్తుల్లో విధుల నిర్వహణ

ఈనాడు, హైదరాబాద్

రాజధానిలో గణేష్ ఉత్సవాలు భక్తులు... యువజన కేరింతల మధ్య జోరుగా మొదలయ్యాయి... కన్నుల పండువగా కొనసాగుతున్నాయి... ప్రజలు.. సందర్శకులు.. వీఐపీల సందర్శనలు... మండపాల పరిసరాల్లో భజనలు... సాంస్కృతిక కార్యక్రమాలు ఊపందుకున్నాయి... నగరంలో వందల సంఖ్యలో వెలసిన గణేష్ మండపాల భద్రతకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. దాదాపు అన్ని గణేష్ మండపాల దగ్గర సీసీ కెమెరాల నిఘా ఉండేలా పోలీస్ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేపట్టారు... పోలీస్ బందోబస్తుతోపాటు యువతులు.. మహిళలకు రక్షణగా వంద 'షి' బృందాలు విధులు నిర్వహిస్తున్నాయి. స్థానిక పోలీసులు 'షి' బృందం సభ్యులకు సహకరిస్తున్నారు. పదకొండురోజుల పాటు పనిచేసిన అనంతరం వీరు ఘాట్లలో నిమజ్జనం పూర్తయ్యేంత వరకూ యువతులు... మహిళలకు రక్షణగా ఉండనున్నారు. మండపాల దగ్గర గణేష్‌ను దర్శించుకుని పూజలు చేసేందుకు వస్తున్న వారిని కొందరు పోకిరీలు ఉద్దేశపూర్వకంగా అల్లరి చేసేందుకు, వేధించేందుకు ప్రయత్నాలు చేస్తారన్న అంచనాతో 'షి' బృంద సభ్యులు మండప పరిసర ప్రాంతాల్లో మఫ్టీలో ఉంటున్నారు. వీరిని అక్కడికక్కడే పట్టుకునేందుకు సూక్ష్మ కెమెరాలను వినియోగిస్తున్నారు.

ఖైరతాబాద్ గణేశుని చుట్టూ...

నగరంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఖైరతాబాద్ గణనాథుడి పరిసర ప్రాంతాల్లో మూడు 'షి' బృందాలు పని చేస్తున్నాయి. యువతులు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా దూరం నుంచే పరిశీలిస్తూ అక్కడున్న పోలీసులకు, వలంటీర్లకు సూచనలిస్తున్నారు. ఒక మహిళా కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు ఖైరతాబాద్ రైల్వేగేట్ నుంచి గణేష్ విగ్రహం వరకూ, గణేష్ విగ్రహం నుంచి జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం వరకూ సాధారణ ప్రజలు గుర్తించకుండా ఎవరికీ అనుమానం రాకుండా ఈవ్‌టీజర్లు, పోకిరీలను గుర్తిస్తున్నారు. తొలిరోజైన శుక్రవారమే భక్తజనం పోటెత్తడంతో మూడు బృందాలు అప్రమత్తంగా ఉన్నాయి. శనివారం ఉదయం నుంచే యువతులు, మహిళలు వందల సంఖ్యలో వస్తుండటంతో వారి చుట్టూ కనిపించని రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు. గణేష్ మండపం సమీపంలో ఇద్దరు 'షి' బృందం సభ్యులు మహిళలు, యువతులతో మాట్లాడుతూ ఎక్కడైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? ఎవరైనా వేధించారా? ఉద్దేశపూర్వకంగా మీపై అనుచితంగా ప్రవర్తించారా? అంటూ ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలను సేకరిస్తున్నారు. కొంత ఇబ్బందికరంగా ఉందని ఎవరైనా చెబితే వెంటనే అక్కడున్న 'షి' బృందాలకు ఫోన్, వైర్‌లెస్ సెట్ల ద్వారా సమాచారం పంపించి వారిని పట్టుకుంటున్నారు. సమాచారం ఇచ్చేవారితోనే కాకుండా రహస్య కెమెరాలతో పోకిరీల చేష్టలను చిత్రీకరించి అనంతరం వారిని కౌన్సెలింగ్ కేంద్రానికి తీసుకెళ్తున్నారు.



గణేశ్ మండపం సమీపంలో షీ బృందం ప్రచారం

వీడియో.. ఆడియో సీడీల పంపిణీ...

పోకిరీలు, ఈవ్‌టీజర్ల పని పట్టేందుకే మేం విధులు నిర్వహిస్తున్నామంటూ భక్తులు, యువతులకు 'షి' బృందం సభ్యులు వివరిస్తున్నారు. గణేష్ మండపాల దగ్గర ఈ పోలీస్ గోలేంటి అనుకుంటారన్న ఉద్దేశంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. నగరంలో ఎక్కడైనా సరే ఈవ్‌టీజింగ్ ఎదుర్కొన్నా, పోకిరీలు వేధించినా తమకు సమాచారం అందించాలంటూ సూచిస్తున్నారు. దీంతోపాటు పోకిరీలు, ఈవ్‌టీజర్ల ఆగడాలు ఇలా ఉంటాయంటూ టీనేజర్లకు అవగాహన కల్పిస్తున్నారు. వ్యక్తిగతంగా ఇలాంటి ఇబ్బందులు ఇప్పటికే ఎదుర్కొనుంటే తమకు సమాచారం ఇస్తే ఈవ్‌టీజర్లను అరెస్ట్ చేస్తామంటూ అభయమిస్తున్నారు. మండపాల నిర్వాహకులకు వినాయక స్తోత్రాలతో కూడిన ఆడియో సీడీలను అందిస్తున్నారు. పాటలు, శ్లోకాల మధ్యలో 'షి' బృందం విధులు, మహిళలకు అండదండగా ఉన్న విధానాలను వివరించే పాటలను ఉంచారు. ఎల్సీడీ తెరలు ఏర్పాటు చేసిన మండపాల దగ్గర వీడియో సీడీలను పంపిణీ చేస్తున్నారు. భక్తుల సందర్శన ప్రత్యక్ష ప్రసారంతో పాటు మధ్యలో విరామం ఉన్నప్పుడు 'షి' బృందాల లఘుచిత్రాలను ప్రసారం చేస్తున్నారు. 'షి' బృందాలు తమదైన శైలిలో విధులు నిర్వహిస్తున్నాయని ఏసీపీ డి.కవిత తెలిపారు. రెండురోజుల పాటు పరిశీలించాక ఎక్కడెక్కడ భక్తుల రద్దీ ఎక్కువగా ఉందో గుర్తించామని అక్కడికి 'షి' బృందాలను పంపించి ఈవ్‌టీజింగ్, పోకిరీల బెడదలేకుండా చర్యలు చేపట్టనున్నామని వివరించారు.

గాడి తప్పిన ఫలితాలు!

నృత్యం, సంగీతంలో డిప్లొమ, సర్టిఫికెట్ కోర్సుల విద్యార్థుల ఎదురుచూపు ● పరీక్షలై మూడు నెలలైనా వెల్లడించని తెలుగు వర్సిటీ

ఈనాడు, హైదరాబాద్

ప్రవేశ పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాలు వెల్లడించి ప్రవేశాలు కల్పించే ప్రతి ప్రక్రియలోనూ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తీవ్ర జాప్యం చేస్తోంది. మూడేళ్లలో పూర్తి కావాల్సిన కోర్సు ఈ వర్సిటీలో నాలుగేళ్లు పడుతోందంటే విషయం అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులు ఒక ఏడాదిని వృథాగా వదులుకోవల్సి వస్తోంది. వర్సిటీ నేరుగా నిర్వహించే కోర్సుల్లోనే కాకుండా.. సంగీతం, నృత్యం వంటి సర్టిఫికెట్, డిప్లొమ కోర్సుల విషయంలోనూ ఇదే తాత్సారం చేస్తోంది. వాస్తవానికి సంగీతం, నృత్యం వంటి కోర్సులకు వర్సిటీ కేవలం పరీక్ష పత్రాల తయారీ, నిర్వహణ మాత్రమే చేస్తుంది. మిగతా పరిపాలన విషయాలన్నీ భాషా సాంస్కృతిక శాఖ చూస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంగీతం, నృత్యానికి సంబంధించి పలు ప్రాంతాల్లో సుమారు 15 కళాశాలలున్నాయి. హైదరాబాద్ గ్రేటర్ పరిధిలోనే ఎక్కువ కళాశాలలున్నాయి. వీటిల్లో వందల సంఖ్యలో విద్యార్థులు ఏటా డిప్లొమ, సర్టిఫికెట్ కోర్సుల్లో చేరుతున్నారు. డిప్లొమ, సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించి పరీక్షలు మే 15వ తేదీన ప్రారంభమై.. అదే నెల 25వ తేదీన పూర్తయ్యాయి. అయితే ఇప్పటివరకు ఈ కోర్సులకు సంబంధించి వార్షిక పరీక్షల ఫలితాలు తెలుగు వర్సిటీ వెల్లడించలేదు. దీంతో వేలాది మంది విద్యార్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఈ కోర్సుల్లో ఫలితాలు వస్తే తర్వాత ఇతర కోర్సుల్లో చేరేందుకు వెసులుబాటు ఉంటుందని విద్యార్థులు చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ ఫలితాల విషయంలో వర్సిటీ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని పలు కళాశాలల ప్రతినిధులు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

● వర్సిటీ స్థాయిలో ప్రతి కార్యక్రమానికి ఒక కాలవ్యవధిని యూజీసీ రూపొందించింది. ఎప్పుడు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలి, ఎప్పుడు ఫలితాలు వెల్లడించాలి? తదితరాలకు స్పష్టమైన క్యాలెండర్ ఉండాలని నిబంధనలు ఉన్నాయి. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడి విషయంలో స్పష్టమైన ఆదేశాలు వర్సిటీలకు యూజీసీ ఇచ్చింది. దీనికి అత్యవసరమైన పరిస్థితులు మినహా మిగతా సందర్భాల్లో తప్పకుండా పరీక్షల ఫలితాలను 45 రోజుల్లోపు ఇవ్వాల్సిందేనని నిబంధన ఉంది. తెలుగు వర్సిటీ ఇలాంటి నిబంధనలను పట్టించుకోవట్లేదని విద్యార్థుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంగీతం, నృత్యం కోర్సులు చేస్తున్న విద్యార్థుల పరీక్షల ఫలితాల వెల్లడి విషయంలో కేవలం ఇద్దరి ముగ్గురు వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారి ఈ ఊసే పట్టించుకోకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. పరీక్షలు రాసిన తర్వాత వాటి ఫలితాలు ఎప్పుడు వస్తాయని విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూస్తారు. వార్షిక ఫలితాలు వెలువడితే తర్వాతి ఏడాది పాఠ్యాంశాలపై శ్రద్ధ పెట్టడానికి వీలుంటుందని విద్యార్థులు వివరిస్తున్నారు. ఆయా కోర్సుల్లో తర్వాతి ఏడాదుల్లో తరగతులు ప్రారంభమై రోజులు గడిచిపోతున్నా.. ముందు ఏడాది ఫలితాలు రాకపోవడం నిరుత్సాహానికి గురిచేస్తున్నాయని పలువురు వాపోతున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటా..

– ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం

సంగీతం, నృత్యం కోర్సుల పరీక్షలు జరిగి 90 రోజులైనా ఫలితాలు వెల్లడి కాకపోవడానికి సంబంధించి ఎవరి నిర్లక్ష్యం ఉందో చూసి వారిపై చర్యలు తీసుకుంటా. రెండు, మూడు రోజుల్లోనే పరీక్షల ఫలితాలు వెల్లడించేలా ఆదేశాలిస్తాను. ఇకపై జాప్యం లేకుండా అధికారులందరినీ అప్రమత్తం చేస్తాను.

చేతులు తడపందే చేయి పట్టరు!



- లేదంటే గంటల తరబడి నిరీక్షణ
- వ్యాధి నిర్ధరణ పరీక్షల్లో తీవ్ర జాప్యం
- నిమ్స్ ఆసుపత్రి సిబ్బంది చేతి వాటం

ఈనాడు, హైదరాబాద్

ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న మోహన్‌కు కొన్నాళ్లుగా వెన్నునొప్పి వస్తోంది. ఔషధాలు వాడితే తగ్గలేదు. నిమ్స్‌కు వెళ్లగా సీటి స్కాన్ చేయాలని సూచించారు. స్కానింగ్ కోసం ఓపీ కార్డు తీసుకొని ఉదయం 8 గంటలకు వెళ్లిన మోహన్‌కు మధ్యాహ్నం 1 గంట వరకు చూసినా పిలుపు రాలేదు. అతని కంటే వెనుకున్న వారంతా పరీక్షలు చేయించుకొని వెళ్తున్నారు. అనుమానం వచ్చి ఆరా తీయగా అక్కడ సిబ్బంది చేయి తడపందే పని కాదని తెలిసింది. మోహన్ సిబ్బందిని గట్టిగా నిలదీయగా అప్పటికప్పుడు స్కానింగ్ తీసి బయటకు పంపించి వేశారు.

ఒక్క మోహన్ విషయంలోనే కాదు. నిత్యం వందల సంఖ్యలో రోగులకు నిమ్స్ సిబ్బంది ఇలా చుక్కలు చూపిస్తున్నారు. ప్రతి సేవకు రోగుల నుంచి డబ్బులు వసూలు చేసే సిబ్బంది తీరుతో రోగులు విసిగిపోతున్నారు. డబ్బులు ఇస్తే చాలు...ఎంత ఆలస్యంగా వచ్చినా ముందే పరీక్షలు అయిపోతాయని రోగులు ఆవేదన చెందుతున్నారు. పరీక్షలకు రూ.వేలకు వేలు చెల్లించి మళ్లీ సిబ్బందికి ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఆర్ఎంవోలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక కొందరు సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా సేవలు అందిస్తున్న నిమ్స్‌లో అవినీతి జాడ్యం చివరికి ఆసుపత్రి ప్రతిష్ఠను బజారున పడేలా చేస్తోందని ఆరోపిస్తున్నారు.

నిమ్స్‌కు నిత్యం 1200-1500 మంది అవుట్ పేషెంట్లు విచ్చేస్తుంటారు. మరో 200 మంది ఆసుపత్రిలో చేరుతుంటారు. 27 వరకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతున్నాయి. కార్డియాలజీ, నెఫ్రాలజీ, యురాలజీ, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రోఎంటరాలజీ తదితర కీలక విభాగాలకు రోగుల తాకిడి ఎక్కువ. బయట ప్రైవేటు ఆసుపత్రులతో పోల్చుకుంటే దాదాపు 30 శాతం తక్కువకే సేవలు అందుతుంటాయి. ఉదాహరణకు ఇతర ఆసుపత్రిలో ఓపీ సేవలు పొందాలంటే రూ.500 నుంచి రూ.800 కన్సల్టేషన్ రుసుం చెల్లించాలి. నిమ్స్‌లో అది రూ.100 మాత్రమే. పైగా వారం రోజుల వరకు మళ్లీ కన్సల్టేషన్ రుసుం ఉండదు. ఇక వ్యాధి నిర్ధరణ పరీక్షలకూ ధర తక్కువ. బయట ల్యాబ్‌ల్లో ఎమ్మారై రూ.6నుంచి 7 వేలు ఉంటే నిమ్స్‌లో రూ.4వేల లోపే ఖర్చవుతుంది. ఆరోగ్యశ్రీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం, పింఛనుదారులు నిమ్స్‌లో చికిత్స తీసుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. నిత్యం 200-300 రకాల వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేస్తుంటారు. ముఖ్యంగా సీటి, ఎమ్మారై, ఆల్ట్రాసౌండ్ తదితర పరీక్షల వద్ద అధిక రద్దీ ఉంటోంది. దీనిని కొందరు సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారు. డబ్బులు చెల్లించిన రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బు ఇవ్వకపోతే సేవలు ఆలస్యంగా పొందాల్సి వస్తోంది.

ఆ పరీక్షలంటే నిరీక్షణే...

రద్దీ వల్ల సీటి, ఎమ్మారై పరీక్షలంటే రోగులకు దడ పుడుతోంది. ఈ పరీక్షలకు కనీసం వారం రోజుల పాటు నిరీక్షించాల్సిందే. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, ఇతర రోగులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. నిరీక్షించలేక కొందరు బయటి ల్యాబ్‌లో అధిక డబ్బులు చెల్లించి పరీక్షలు చేయించుకుంటున్నారు. ఒక క్రమ పద్ధతి అంటూ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతోంది. చాలా రోగాల నిర్ధరణకు సీటి, ఎమ్మారై, ఆల్ట్రాసౌండ్ తదితర పరీక్షలు కీలకం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పకడ్బందీగా ఈ సేవలను అందేటట్లు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

వాడుకోని ఆడుకోమన్నా..!



కుత్బుల్లాపూర్‌లోని హెచ్‌ఎంటీ క్రీడా మైదానం

- క్రీడా స్థలాలు ఇస్తామన్నా ముందుకు రాని పాఠశాలలు
- జీహెచ్‌ఎంసీ పిలుపునకు స్పందన అంతంతమాత్రమే
- స్థలాభావంతో ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్

క్రీడామైదానాలను చౌకగా లీజుకు ఇస్తామంటే ముందుకురాని పాఠశాలల వారు ఉంటారా? జీహెచ్‌ఎంసీ ఇచ్చిన పిలుపునకు పాఠశాలల నుంచి వచ్చిన అరకొర స్పందన చూస్తుంటే అవుననే సమాధానం వస్తోంది. నిబంధనల ప్రకారం పాఠశాలకు క్రీడామైదానం కలిగి ఉండాలన్న భావనతో కొందరు పాఠశాలల యజమానులు నామమాత్రంగా మైదానాలను లీజుకు తీసుకోవడానికి ముందుకు వస్తుండగా.. రాళ్లు రప్పలు, పిచ్చి మొక్కలతో ఎగుడు దిగుడుగా ఉన్న ఆయా మైదానాలను లీజుకు తీసుకోవడం వల్ల ఒనగూడే ప్రయోజనమేముంటుందన్న భావనతో మరి కొందరు విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది.

ఇలా నమోదు చేసుకోవాలి

క్రీడామైదానాలు కావాల్సిన పాఠశాలలు ముందుగా రూ.500 రుసుము చెల్లించి తమ పాఠశాల పేరును జీహెచ్‌ఎంసీలో నమోదు చేసుకోవాలి. అనంతరం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ పాఠశాలకు దగ్గరలో స్థలం కేటాయిస్తారు. ఆ పాఠశాల తమకు కేటాయించిన సుమారు 500 చ.మీ. స్థలానికి సాలీనా(75 గంటల పాటు వినియోగించుకోవడానికి) రూ.10,000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల విషయంలో మాత్రం జీహెచ్‌ఎంసీ చిన్నచూపు చూస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారానికి ఐదు రోజులు ప్రైవేటు పాఠశాలకు మైదానాలను కేటాయిస్తున్న అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం ఉచితంగా వారానికి ఒక రోజు మాత్రమే కేటాయించడంపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముందుకొచ్చింది 20 శాతం పాఠశాలలే

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు కేవలం 20 శాతం విద్యా సంస్థలు మాత్రమే క్రీడా స్థలాల లీజు కోసం జీహెచ్‌ఎంసీలో తమ పాఠశాలల పేర్లను నమోదు చేసుకున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల కనీసం 1000 చ.గ. వైశాల్యంతో కూడిన క్రీడామైదానం కలిగి ఉండాలి. లేని పక్షంలో ఆ పాఠశాలకు గుర్తింపునిచ్చే అవకాశం కూడా ఉండదు. కాని జీహెచ్‌ఎంసీ పరిధిలో మాత్రం ఇందుకు భిన్నంగా క్రీడా మైదానాలు లేకుండానే ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తున్నాయి. ఆయా పాఠశాలల్లో చదివే పిల్లలకు క్రీడల పట్ల మక్కువ ఉన్నా మైదానాలు అందుబాటులో లేక ఆటలకు దూరమవుతూ మానసికోల్లాసాన్ని కోల్పోతున్నారు. ఆలాంటి పాఠశాలలకు జీహెచ్‌ఎంసీ వారు లీజు పద్ధతిన క్రీడా మైదానాలను ఇవ్వడానికి ముందుకొచ్చింది. గత ఏడాది సర్కిళ్ల వారీగా సర్వే నిర్వహించి ఖాళీగా ఉన్న సుమారు 521 క్రీడామైదానాలను ఎంపికచేసి లీజుకు ఇవ్వడానికి సిద్ధం చేసింది. వాటిని వినియోగించుకొనేందుకు కేవలం 509 పాఠశాలల యజమానులు మాత్రమే ముందుకొచ్చారు. దీంతో గత ఏడాది సుమారు 80 శాతం మైదానాలు ఖాళీగానే ఉండిపోయాయి. ఈసారి కూడా వారి నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవడంతో క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటనే ప్రశ్న తలెత్తుతోంది.

స్వయంగా వెళ్లి విన్నవించినా..

జీహెచ్‌ఎంసీ క్రీడా విభాగం అధికారులే స్వయంగా పాఠశాలలకు వెళ్లి స్థలాలను లీజుకు తీసుకొమ్మని అభ్యర్థిస్తున్నా స్పందన లభించడంలేదు. పాఠశాలలు ప్రారంభమై రెండున్నర నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు కేవలం 189 పాఠశాలల యాజమాన్యాలు మాత్రమే క్రీడా మైదానాలను లీజుకు తీసుకోవడానికి ముందుకొచ్చినట్లు అధికార వర్గాల సమాచారం. జీహెచ్‌ఎంసీ లీజుకు ఇవ్వడానికి సిద్ధం చేసిన కొన్ని మైదానాలు రాళ్లు, రప్పలు, పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమీపంలో తాగునీటి సౌకర్యమూ లేకపోవడంతో లీజుకు తీసుకోవడానికి పాఠశాలలు ముందుకు రావడంలేదు. సమతలంగా ఉన్న మైదానాలను కొందరు లీజుకు తీసుకుంటున్నా వాటిని వినియోగించుకుంటున్న దాఖలాలు ఉండటంలేదు. వ్యాయామోపాధ్యాయులు లేక కొందరు.. మార్కులు, గ్రేడ్‌లే లక్ష్యంగా విద్యాబోధన చేస్తూ మరికొందరు... విద్యార్థులకు మైదానాల ముఖం కూడా చూపకపోవడంతో విద్యార్థులు మానసికోల్లాసానికి నోచుకోవడంలేదు.

జీహెచ్‌ఎంసీ పరిధిలో పాఠశాలలు, మైదానాల పరిస్థితి

ప్రభుత్వ పాఠశాలలు	812
ప్రైవేటు పాఠశాలలు	5850
చదువుతున్న విద్యార్థుల సంఖ్య	2.16 లక్షలు
క్రీడా స్థలాలు కలిగిన పాఠశాలలు	30 శాతం
అందుబాటులో ఉన్న క్రీడా మైదానాలు	521
లీజుకు సిద్ధంగా ఉన్న క్రీడా స్థలం	12,53,604 చ.మీ.
క్రీడా స్థలాల కోసం నమోదు చేసిన పాఠశాలలు	20 శాతం

బల్దియా పరిధిలో జోన్ల వారీగా క్రీడామైదానాలు

జోన్లు	మైదానాలు	విస్తీర్ణం(చ.మీ.లలో)
మధ్య	222	3,92,231
తూర్పు	69	91,971
పశ్చిమ	61	1,92,728
ఉత్తర	66	2,95,060
దక్షిణ	103	2,81,614



కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను నల్లచెరువు రోడ్డు పక్కన ఆడిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

మాల్లలోనూ మద్యం పరవళ్లు!

కొత్త విధానంపై అబ్కారీ శాఖ కసరత్తు

ఇప్పటికే నగరంలో మంచినీళ్ల కంటే మద్యమే సులువుగా అందుబాటులో ఉంటోందనే విమర్శ ఉంది. కొత్తగా షాపింగ్‌మాళ్లలోను బీర్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా రూపొందించనున్న మద్యం పాలసీలో దీనికి స్థానం కల్పించనున్నారు. ఆల్కహాల్ తక్కువ శాతం ఉన్న బీర్లు తదితరాలను షాపింగ్‌మాళ్లలో అమ్మేందుకు అనుమతించాలా? వద్దా? అనే అంశంపైనా ఆబ్కారీ శాఖ పలువురి సూచనలు, సలహాలు తీసుకుంటోంది.

క్షేత్రస్థాయిలో అభిప్రాయాల సేకరణ

ఈనాడు, హైదరాబాద్

ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 10 వేల జనాభాకు ఒక మద్యం దుకాణం ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 30 వేల జనాభాకు ఒక దుకాణం ఉంది. వీటిల్లో మార్పులు చేర్పులు చేయాలా అనే అంశంపైనా అధికారులు అభిప్రాయాలు సేకరిస్తున్నారు. కొత్తగా అమలులోకి తచ్చే మద్యం పాలసీ రూపకల్పనలో రెండేళ్ల విధానం కూడా తెరమీదకు వచ్చినట్లు సమాచారం. ఇప్పటివరకు ఏడాదికి అనుమతి ఇచ్చి తర్వాతి ఏడాదికి పొడిగిస్తూ వస్తోంది. అయితే, ఈసారి అదేవిధానాన్ని అమలు చేయాలా? రెండేళ్లకు ఇవ్వాలా అనేది క్షేత్రస్థాయి అధికారుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు తీసుకుంటున్నారు. కాస్త ఆలస్యమైనా, కొత్తగా రూపొందించే మద్యం పాలసీపై ఎటువంటి విమర్శలు ఉండకూడదనే ఆలోచనతో సమగ్రంగా ఆబ్కారీశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

జాతీయ రహదారుల డీనోటిఫై..

జాతీయ రహదారులకు ఇరువైపులా 500 మీటర్ల దూరంలోపు మద్యం దుకాణదారులు ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మున్సిపాలిటీ పరిధిలో ఈ నిబంధనకు మినహాయింపు ఇచ్చినట్లు తీర్పులో ఉందని పలువురు దుకాణదారులు ఆబ్కారీ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు. దీనిపై న్యాయనిపుణుల సలహా మేరకు నిర్ణయం తీసుకుంటామని దుకాణదారులకు అధికారులు చెప్పి పంపించినట్లు సమాచారం. మద్యం దుకాణాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలైతే జిల్లాలతోపాటు నగరంలో చాలా దుకాణాలు మూసివేయాల్సిందే. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2,144 మద్యం దుకాణాలు, 800 బారులు, 27 క్లబ్బులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జాతీయ రహదారికి ఇరువైపులా మద్యం దుకాణాలు 500 మీటర్లు లోపు ఉన్నవాటిని అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 1120 మద్యం దుకాణాలు, 395 బారులు, 12 క్లబ్బులు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్నట్లు తేల్చారు. వీటన్నింటినీ మూసివేస్తే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంలో పలు రహదారులను జాతీయ రహదారుల జాబితా నుంచి తొలగించడానికి రాష్ట్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొన్నింటికి ఇప్పటికే మినహాయింపు లభించింది. మరికొన్ని జాతీయ రహదారులకు మినహాయింపు రావాల్సిఉంది. ఇప్పటికే లైసెన్స్ ఇచ్చేసిన నేపథ్యంలో వీటి గడువు ముగిసే వరకు వేచిచూసి కొత్తవి ఇచ్చేటపుడు అనుమతి ఇవ్వకూడదనే అంచనాలో ఆబ్కారీ శాఖ ఉంది. కొత్తమద్యం పాలసీపై ఎటువంటి విమర్శలు రాకుండా ఉండేందుకు అన్నిస్థాయిల అధికారుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు తీసుకుంటున్నారు. ఈ కసరత్తు అంతా త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటేనే అమలులోకి రానుంది.





దుకాణాల సంఖ్యపైనా మల్లగుల్లాలు

ప్రస్తుతం ఉన్న స్లాబ్‌ల విధానంలో ఏవైనా మార్పులు.. చేర్పులు అవసరమా? కొత్తగా ఎన్ని మద్యం దుకాణాలకు అవకాశాలున్నాయి? ప్రస్తుతం ఉన్న దుకాణాలు సరిపోతాయా? తదితర విషయాలను ఆరా తీస్తున్నారు. ఇటీవల కొన్ని దుకాణాలకు ఒక్క దరఖాస్తు కూడా దాఖలుకాని వాటి విషయంపై ఏం చేయాలనే దానిపైనా మల్లగుల్లాలు పడుతున్నారు. సెప్టెంబరు 31లో మద్యం దుకాణాల లైసెన్స్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త పాలసీని తయారు చేస్తున్నారు. ప్రస్తుతం నడుస్తున్న దుకాణాలకు జూన్ లోనే గడువు ముగిసిపోయినప్పటికీ మూడు నెలలపాటు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ గడువు కూడా వచ్చే నెలాఖరుతో ముగిసిపోనుంది. అక్టోబరు నుంచి మద్యం దుకాణాలకు కొత్తగా లైసెన్స్‌లు ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి పలు మార్పులు చేర్పులతో కొత్తపాలసీని ఆబ్కారీశాఖ రూపొందిస్తోంది.

TENTH Mathematics

ప్రతిభ

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial writh three terms that has no real zeros.

A: The Quadratic polynomial writh three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS
Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II
3) Only II & III 4) Any two of the three
5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III
3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III
4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III
3) All I, II & III
4) The question cannot be answered even with the information in all the three statements
5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III
4) The question cannot be answered even with the information in all the three statements.
5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.
3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6
4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm
4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.


1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a




b



c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపై నున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: 'ద్ర'
చెప్పుకోండి చూద్దాం: 1. హైదరాబాద్ 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

సీపీఎస్ రద్దుకు డిమాండ్

సంగారెడ్డి టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం ఉద్యోగుల సంఘం (టీఎస్‌సీపీఎస్‌ఈఏ) రాష్ట్ర కార్యదర్శి టి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎల్లంకి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ రద్దు డిమాండ్‌తో సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవులు, ర్యాలీలు, సామూహిక దీక్షల్లో ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: సీపీఎస్ విధానం రద్దుతోనే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శ్రీనివాస్ పేర్కొన్నారు. సీపీఎస్ రద్దుకోసం సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవులు, ర్యాలీలు, సామూహిక దీక్షలు జయప్రదంచేయాలంటూ రూపొందించిన గోడపత్రికను ఆయన ఆదివారం స్థానిక ఐబీ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రిఫ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC TTD — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్రనామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO — **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయలోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.


పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షాభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.


పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

అక్రమాలకు కళ్లెం.. అరకోటి ఆదాయం!

కరెంటు చోరీల అడ్డుకట్ట వేయడానికి విద్యుత్తుశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆకస్మిక దాడులు నిర్వహించి చౌర్యం చేస్తున్న మీటర్లను కనిపెట్టే ప్రక్రియ వేగిరం చేశారు. కేవలం పటాన్‌చెరు ఏడీఈ కార్యాలయం పరిధిలో ఇప్పటి వరకూ దాదాపు రూ.50 లక్షల అపరాద రుసుం వసూలు చేయడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

- ఆకస్మిక తనిఖీల్లో 200 మీటర్లు మార్పిడీ
- పట్టుబడితే మూడింతలు వసూలు
- మరో 200 కేసులు ఉంటాయన్న అధికారులు



న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఉన్న ఎనిమిది సెక్షన్‌లు ఉండేవి. మొత్తం కలిపి డివిజన్‌గా మార్చి పటాన్‌చెరు, రామచంద్రాపురం, బొల్లారం, గుమ్మడిదల సబ్‌డివిజన్‌లను ఇందులో ఉండేటట్లు నియోజకవర్గ కేంద్రంలో డీఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలో 23 సబ్‌స్టేషన్ల ద్వారా దాదాపు 300 ఎంవీఏ (మెగా ఓల్ట్‌యాన్స్)ల విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. అయితే ఇందులో ప్రధాన విద్యుత్తు సరఫరా కేంద్ర నుంచి పటాన్‌చెరుకు సరఫరా అయ్యే విద్యుత్తులో సాంకేతిక పరంగా 3 శాతం, వాణిజ్య పరంగా 5 శాతం విద్యుత్తు నష్టం జరుగుతుంది. ఇక మిగతా సరఫరాలో కూడా విద్యుత్తు అక్రమాల ద్వారా చౌర్యానికి గురి అవుతుంది. ఈ మధ్య కొత్తగా వెంచర్లు, భవన నిర్మాణాలు జరపడంతో చాలా మంది గృహాలకు అవసరమైన విద్యుత్తు కనెక్షన్ తీసుకుని భవన నిర్మాణాలకు వినియోగిస్తున్నారు. అంతేకాక గృహాల్లో కూడా విద్యుత్తు మీటర్లు తిరగకుండా చేయడంతో కేవలం 40 శాతం మాత్రమే బిల్లు పడుతుంది. మిగతా 60 శాతం బిల్లుకు ఎగనామం పెడుతున్నారు. ఇది విద్యుత్తుశాఖ అధికారులు తనిఖీల్లో టాంగ్‌టెస్టర్ పరికరం ద్వారా మాత్రమే బట్టబయలు అవుతుంది. నిఘాలో పట్టుకున్న సమయంలో చౌర్యం జరిగిన మీటర్ల స్థానంలో కొత్త మీటర్లు వెంటనే బిగిస్తున్నారు.



సీజ్‌చేసి ల్యాబ్‌కు పంపబోయే మీటరు

పెరిగిన నిఘా

విద్యుత్తుశాఖ అధికారులు అక్రమంగా విద్యుత్తు చౌర్యం చేస్తున్న మీటర్లను ఇప్పటికే గుర్తించారు. పటాన్‌చెరు ఏడీఈ కార్యాలయ పరిధిలో విద్యుత్తు చౌర్యం కేసులు తరచూ నమోదు అవుతున్నాయి. ఏడీఈ అమృతరావు తమ సిబ్బందితో ఇప్పటికే 200 విద్యుత్తు చౌర్యం కేసులను ఆకస్మిక తనిఖీల్లో గుర్తించారు. ఇవేకాక దాదాపు మరో 200 చౌర్యం కేసులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వీటన్నింటికీ కలిసి దాదాపు 10 వేలు యూనిట్లు చౌర్యం అయినట్లుగా గుర్తించారు. స్థానిక విద్యుత్తు శాఖ అధికారులేకాక విద్యుత్తు చౌర్యంపై జిల్లాలో ప్రత్యేక డీపీ (డిటెక్షన్ ఫర్ పవర్ ఎనర్జీతెఫ్ట్) బృందాలు కూడా తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడేవారిని పట్టు కుంటున్నారు. ఇలా తనిఖీల్లో పట్టుబడిన మీటరు యజమానికి మూడింతలు అపరాద రుసుం విధిస్తున్నారు. ఇలా విధించిన మొత్తం ఇప్పటి వరకూ దాదాపు రూ.50 లక్షల వరకూ ఉంది. తనిఖీల్లో పట్టుబడిన మీటరును సీజ్‌చేసి దాన్ని పరిశోధనాశాలకు పంపుతారు. అక్కడ ఎవరైతే సీజ్ చేశారో వాళ్లముందు తెరిచి చౌర్యం జరిగిందా? లేదా? అనేది ల్యాబ్‌లో పరిశీలిస్తారు. ఇప్పటి వరకూ వెళ్లిన మీటర్లు అన్నీ కూడా చౌర్యం జరుగుతున్నట్లు తేలాయి. సబ్‌డివిజన్ కార్యాలయ పరిధిలో ఇన్ని కేసులు ఉంటే డీఈ కార్యాలయ పరిధిలో కూడా ప్రత్యేకంగా నిఘా ఉంచాలని డివిజనల్ ఇంజినీర్ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనితో ఇతర సబ్‌డివిజన్‌లలో నియోజకవర్గ మొత్తం కూడా త్వరలోనే విద్యుత్తు చౌర్యంపై తనిఖీలు నిర్వహించనున్నారు.

తనిఖీల్లో పట్టు బడుతున్నాయి

అమృతరావు, ఏడీఈ

శాంతినగర్, శ్రీరాంనగర్, అంబేడ్కర్‌కాలనీలతో పాటు కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యుత్తు చౌర్యం కేసులు నమోదు అవుతున్నాయి. సాధారణంగా వచ్చే బిల్లు కంటే తక్కువ వస్తే దానిపై నిఘా ఉంచి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. రికార్డు సర్క్యూట్‌లో నమోదు కాకుండా విద్యుత్తు సరఫరా అయ్యేవైర్లు కత్తిరిస్తున్నారు. దీనివల్ల దాదాపు 40 శాతం సరఫరాకు మాత్రమే బిల్లు వస్తుంది. మిగతాది నమోదు కాకపోవడంతో విద్యుత్తు బిల్లు తక్కువగా వస్తుంది.

అన్ని సబ్‌డిజన్‌లోనూ నిఘా

గోపాలరావు, డీఈ

పటాన్‌చెరు సబ్‌డివిజన్‌లో విద్యుత్తు చౌర్యం అయిన కేసులు బయటపడుతున్నాయి. దీనితో మిగతా సబ్‌డివిజన్‌లో నిఘా ఉంచి విద్యుత్తు చౌర్యం కేసుల్ని పట్టుకోవాలని ఆదేశించడం జరిగింది. సిబ్బందితోపాటు, డీపీ బృందాలు కూడా ఈ చౌర్యం కేసులు పట్టుకోవడంలో నిమగ్నమయి ఉన్నారు. ఎవరు అక్రమాలకు పాల్పడుతున్నారనేది క్షేత్రస్థాయి సిబ్బందితో నిఘా ఉంచడం జరిగింది.

బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ వెంటనే రూపొందించి పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు అన్నీ పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 30 శాతం నేరుగా నియమించాలనే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని కోరారు. పండిత్, పీఈటీ పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఉపాధ్యాయులను నియంచాలని తెలిపారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న నిర్వహించే ర్యాలీకి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవయ్య, కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, నాసర్ పటేల్, సోమశేఖర్, సునితాఖన్నా, రాష్ట్ర కౌన్సిలర్లు విజయభాస్కర్, జీవన్‌రావు, పత్రిక సంపాధకులు శర్మ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్

సంగారెడ్డి మున్సిపాలిటీ: నూతన కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానం రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య అన్నారు. ఆదివారం సంఘ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న నిర్వస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్లీనరీ స్పీకర్‌గా గీతం అధ్యాపకుడు



త్రినాథరావు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సదస్సుకు స్పీకర్‌గా పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం విశ్వవిద్యాలయం అధ్యాపకుడు త్రినాథరావును స్పీకర్‌గా ఎంపిక చేశారు. ఈ మేరకు కాంబోడియాలో ఈ నెల 14 నుంచి 16 వరకు అంతర్జాతీయ 'మెకానికల్ ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజినీరింగ్-2017' అనే అంశంపై సదస్సులు జరగనున్నాయి. పరిశోధనా రంగంలో ఉన్న వారిని స్పీకర్‌గా ఎంపిక చేస్తారని ఉప కులపతి శివప్రసాద్ చెప్పారు.

సింగూరులోకి కొనసాగుతున్న వరద

పుల్కల్: సింగూరు ప్రాజెక్టులోకి ఆదివారం వరద ఉద్ధృతి పెరిగింది. శనివారం రాత్రి ఎగువ ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో ప్రాజెక్టులో నీటి నిల్వ 19.779 టీఎంసీలకు చేరుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిగా నిండితే రబీకు కూడా నీటిని విడుదల చేసే అవకాశం ఉంటుంది.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి

సిద్దిపేట అర్బన్: పీఆర్‌టీయూ కృషి వల్లే ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు నిబంధనలు సాధించుకున్నామని ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం ఆదివారం సిద్దిపేటలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి సర్వీసు రూల్స్‌ను తాము సాధిస్తే సంబంధం లేని వారు తామే సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. పీఆర్‌టీయూ బలంగా ఉండటం వల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి సర్వీసు రూల్స్ తీసుకు రాగలిగామని అన్నారు. త్వరలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. నూతన పించను విధానం ఒక దుర్మార్గపు చర్య అని దాన్ని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేళ మండల కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. నూతన గురుకుల పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇంద్రాసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు రఘోత్తంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

అమరుల త్యాగాలతోనే తెలంగాణకు విముక్తి

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



సమరయోధులతో కలిసి బురుజువద్ద నివాళులర్పిస్తున్న ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తదితరులు

మద్దూరు, న్యూస్‌టుడే: సాయుధ పోరాటంలో అమరుల త్యాగాలతో రజాకార్ల నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొనియాడారు. మద్దూరు మండలం బైరాన్‌పల్లిలో ఆదివారం ఆయన మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంతో కలిసి అమరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా వారు అమరవీరుల స్థూపం, బురుజు వద్ద నివాళులు అర్పించి సమరయోధులను శాలువాలతో సత్కరించారు. అనంతరం స్థానిక సర్పంచి బర్మ రాజమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అసువులు బాసిన బైరాన్‌పల్లి అమరుల విగ్రహాలను హైదరాబాద్‌లోని ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. వీరుల త్యాగాలకు గుర్తుగా ఉన్న బురుజు మరమ్మతులకు రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించడానికి బైరాన్‌పల్లి సమరయోధుల త్యాగాలు దోహదపడ్డాయన్నారు. నాటి పోరాటాలకు కీలక స్థావరమైన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు గ్రామంలో స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కేంద్ర బిందువుగా నిలిచిన బైరాన్‌పల్లి చరిత్రను భవిష్యత్తు తరానికి తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. స్థానిక నాయకులు బద్ధిపడిగ కృష్ణారెడ్డి, మలిపెద్ది మల్లేశం, ఎడవెల్లి చంద్రారెడ్డి, బండి శ్రీనివాస్, నందన మైన నరసింహులు, ఇమ్మడి సంజీవరెడ్డి, నారదాసు రమేశ్, దాసరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.